జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శనివారం 11 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 278 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గృహ గణనలో ఇప్పటికే 5.72 లక్షల కుటుంబాల సెల్ఫ్ ఎన్యుమరేషన్




- స్మార్ట్‌గా, సౌకర్యవంతంగా లక్షలాది కుటుంబాల స్వీయ గణన
- జనగణన డిజిటల్ సదుపాయాల్లో పెరుగుతున్న ప్రజా భాగస్వామ్యం
- 5.72 లక్షల కుటుంబాల సెల్ఫ్ ఎన్యుమరేషన్ : ఆర్‌జీఐ
- ప్రత్యేక మొబైల్ యాప్ - ప్రతీ కుటుంబానికి 33 ప్రశ్నలు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ వేర్వేరు తేదీల్లో జరగనుంది
- ఆంధ్రప్రదేశ్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కాలపరిమితి ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు ఉంటుంది.



## ఎన్నికల వేళ మోదీ గిమ్మిక్కులు

- నియోజకవర్గాల పునర్విభజనతో పెను ముప్పు: ఖర్గే
- మహిళా రిజర్వేషన్ల అమలులో కుట్ర
- నియోజక వర్గాల పునర్విభజనపై విపక్షాల ఉమ్మడి పోరుకు ఖర్గే పిలుపు

## వచ్చే 6 నెలల్లో.. 10 లక్షల ఎల్పీజీ కనెక్షన్లు ఇవ్వాలి

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కొనేందుకు మరింత సన్నద్ధతతో పనిచేయాలని ఆదేశం
- పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచన
- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి**

యుద్ధాల కారణంగా తలెత్తిన ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కొనేందుకు మరింత సన్నద్ధతతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు, ఆయిల్ కంపెనీలకు సూచించారు. దీపం పథకం లబ్దిదారులకు పీఎన్జీ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. దీపం పథకం లబ్దిదారులు పీఎన్జీకి మారితే, వారికి దీపం పథకం కింద ఇచ్చే రాయితీ సొమ్మును జమ చేసేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని, దీనిపై వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని ఆదేశించారు. - మిగతా3లో

## పెద్ద కుటుంబాలకు ప్రోత్సాహం

- త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ బిల్లు
- ఏపీలో పెద్ద కుటుంబాలకు ప్రాధాన్యం
- సంస్కరణల అమలుకు నిర్ణయించిన ప్రభుత్వం
- ఐటీ, విద్యాశాఖ మంత్రి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

**అమరావతి**

కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ప్రభుత్వ ప్రయోజనాలను అందించడంతో పాటు పెద్ద కుటుంబాలను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా సంస్కరణలను అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి త్వరలో - మిగతా3లో








## పాకిస్థాన్ గూఢచార మాడ్యూల్ గుట్టురట్టు చేసిన ఢిల్లీ పోలీసులు

- 'సీసీటీవీ'లతో సైనికుల కదలికలపై నిఘా పెట్టిన ఉగ్రముఠా
- పాకిస్థాన్ హ్యాండర్లతో ఉగ్రముఠాకు సంబంధాలు
- 11 మంది అరెస్టు- సాంకేతికతను ఉపయోగించి సైనిక కదలికలపై నిఘా

## మహిళలకు, నిరుద్యోగులకు రూ.3000 ఆర్థిక సాయం

- చొరబాట్లపై ఉక్కుపాదం
- బంగాల్ బీజేపీ మేనిఫెస్టో ఇదే!
- సోనార్ బంగ్లా రోడ్ మ్యాప్
- బంగాల్ ఎన్నికల కోసం 15 అంశాలతో బీజేపీ మేనిఫెస్టో విడుదల




## క్రిమినల్‌తో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి

- మంత్రులకు సీఎం దిశానిర్దేశం
- కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయాలు ప్రమాదకరం
- ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేసే కుట్రలను నిత్యం తిప్పికొట్టాలి
- కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో చర్చించిన సీఎం చంద్రబాబు
- బెదిరింపు రాజకీయాలను ధీటుగా తిప్పికొట్టాలి

**అమరావతి**

కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయాలు ప్రమాదకరమని సీఎం చంద్రబాబు అన్నారు. నేరగాళ్లతో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు దిశా నిర్దేశం చేశారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు ముగిశాక ఇతర అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం దాదాపు 3గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై చర్చించారు. జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ - మిగతా3లో






## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన నీతీశ్ కుమార్

- నీతీశ్ చేత ప్రమాణస్వీకారం చేపించిన రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్
- హిందీలో ప్రమాణం చేసిన నీతీశ్ కుమార్
- కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్

## ఇంధన భద్రతపై గల్ఫ్ దేశాలతో చర్చలు

- పశ్చిమాసియాలోని పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాం
- దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారు
- భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్

## డ్రగ్స్ రహిత ఏపీ లక్ష్యంగా దండి యాత్ర 2.0



- తిరుపతి నుంచి విశాఖకు 1000 కి.మీల భారీ సైకిల్ ర్యాలీ
- యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు మహా సంకల్పం
- తిరుపతి నుంచి విశాఖపట్నం దాకా వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం
- లక్ష మంది విద్యార్థులతో సే నో టు డ్రగ్స్ ప్రతిజ్ఞ

**అమరావతి**

సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్య డ్రగ్స్ (మాదకద్రవ్యాలు). యువత ఉజ్వల భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్న ఈ మత్తు మహమ్మారిని రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ శాఖ సంయుక్తంగా నడుం బిగించాయి. మత్తు రహిత రాష్ట్రమే (డ్రగ్ ఫ్రీ ఏపీ) లక్ష్యంగా ఒక మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టాయి. ఉప్పుపై పన్నును నిరసిస్తూ నాడు జాతిపిత మహాత్మా గాంధీ చేపట్టిన చారిత్రక - మిగతా3లో


## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతోత్సవ సభకు తరలి రండి

గ్రామ గ్రామాన ప్రచారం చేపట్టిన జయంతి ఉత్సవ కమిటి నేతలు



**ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** ఈనెల 14న ఎమ్మిగనూరు పట్టణం ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో వేలాది మందితో నిర్వహించ తలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతోత్సవ సభకు దళిత,గిరిజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కోర్ కమిటి సభ్యులు జి. ఆనంద్ చైతన్య మాదిగ, కదిరికోట ఆదెన్న లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండలంలో కె. నాగులాపురం, పార్లపల్లి, పెసలదిన్నె, గార్లదిన్నె, ఏనుగు బాల, కె.తిమ్మాపురం తదితర గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14న ఉదయం 9:00 గంటలకు ఎం.బి.చర్చి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు వందలాది డప్పులతో దరువు, యువకులు చేత కర్ర సాము విన్యాసాలు, కళాకారుల చేత గజ్జె ప్రదర్శన, బుడగ జంగాల సాంస్కృతిక గుమ్మెట, తంబురాల తో ప్రదర్శనతో భారీ ర్యాలీ ఉంటుందని తెలిపారు. దళిత,గిరిజనుల హక్కుల కోసం పార్టీలకతీతంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లపల్లి గ్రామ నాయకులు రంగన్న, దావీదు, తిక్కయ్య, అడ్వకేట్ అబ్రహం, రాజు, జయన్న, కె. నాగలాపురం గ్రామ నాయకులు గుమ్మల ప్రసాద్, పేతురు, పెసలదిన్నె గ్రామ నాయకులు యేసు రాజు, ఏసన్న, నతానియేల్, గార్లదిన్నె గ్రామ నాయకులు దావీదు, సుధాకర్, పౌలు, కరెన్న, ఏనుగు బాల గ్రామ నాయకులు శేషు, జాషువా, సుధాకర్, కె.తిమ్మాపురం గ్రామ నాయకులు మల్లేష్, ఆనంద్, మార్కయ్య, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేటిచర్చలోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలి!




**బనగానపల్లె ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి ప్రతినిది** నంద్యాల జిల్లాలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఇచ్చిన ఆందోళన పిలుపు
ప్రజల గళంగా మారింది.
ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ చొరవతో జరిగిన చర్చల తర్వాత
నేడు జిల్లా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో
రైతులు -- ఫ్యాక్టరీ యాజమాన్యం మధ్య కీలక సమావేశం జరగనుంది.
ఈ సమావేశం సాధారణ చర్చ కాదు ---
రైతుల భవిష్యత్తు నిర్ణయించే సమయం!
సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న
భూసంబంధ నష్టపరిహారం
కాలుష్యం వల్ల నష్టం
జీవనాధార సమస్యలు
ఇవన్నీ వెంటనే పరిష్కరించాల్సిన అత్యవసర అంశాలు.
**మా స్పష్టమైన డిమాండ్:**
నేటిచర్చలోనే ప్రభుత్వం జోక్యం చేసుకుని
రైతులకు తగిన న్యాయం చేయాలి
పెండింగ్ సమస్యలకు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి
ఆందోళనను వాయిదా వేసింది పోరాటాన్ని కాదు!
రైతు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు
గత రెండు రోజులుగా ఈ ఉద్యమాన్ని బలపరిచిన
సీపీఐ నాయకులు, రైతు సంఘం శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు.
రైతు బతికితేనే దేశం బతుకుతుంది!
ప్రజా పోరాటమే పరిష్కారం!


## జైన్ డ్రిప్ ను మంజూరు చేయని అనంతపురం జిల్లా ఏపీఎంఐపి అధికారులు



**ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** అనంతపురం జిల్లాలోని రైతులకు ఏపీఎంఐపి అధికారులు డీడీలు కట్టించుకొని నెలలు గడిచినా కూడా డ్రిప్పు పరికరాలు మెటీరియల్ మంజూరు చేయని ఏపీఎంఐపి అధికారులు మమంటున్న అనంతపురం జిల్లా రైతులు ఇప్పటికైనా స్పందించి ఏపీఎంఐపీ అధికారులు వెంటనే అనంతపురం జిల్లా రైతులకు డ్రిప్ మెటీరియల్ వెంటనే మంజూరు చేయాలని అనంతపురం జిల్లా రైతులు వేడుకుంటున్నారు.

## ప్రాథమిక పాఠశాలలో బూజు పురుగులు పట్టిన చిక్కిలు పంపిణీ

**- అనారోగ్యంలో విద్యార్థులు. తల్లిదండ్రుల ఆవేదన.**



**నంద్యాల ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోని శిరివెళ్ల మండలంలో ఏప్రిల్ 10 ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బూజు పట్టి పురుగులు పట్టిన చిక్కిలు పంపిణీ చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. నాణ్యత లేని చిక్కిలు పంపిణీ చేయడం వల్ల చిన్నారులు అనారోగ్య పాలై ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతున్నదని తెలియ జేశారు. పర్యవేక్షణలోపం కారణంగా పురుగులు పట్టిన చికీలు పంపిణీ చేస్తున్నారని విమ ర్శిస్తున్నారు. కడుపునొప్పి వాంతులు మోషన్స్ వంటి సమస్యలు తరచూ ఎదురవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** వాసవి కళ్యాణ మండపం (అమ్మ వారి శాల )పామిడి నందు ఈనెల 12వ తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు ఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు. ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల న్నటువంటి మండలాల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

## కనబడుటలేదుకేసు నమోదు

**దొడియంలో బాలిక గల్లంతు**

**సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయండి.**




**10 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం ఎస్ ఐ డాక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి వివరాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా తలుపుల మండలం ములపల్లి గ్రామానికి చెందిన కాసిలో మౌనిక (16) అనే విద్యార్థిని డోడియం గ్రామంలో కనిపించకుండా పోయింది. ఆమె ఇటీవల బంధువుల ఇంటికి వచ్చి, 04-11-2025న ఉదయం టిఫిన్ తీసుకువస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు.గతంలో కూడా ఆమె రెండు సార్లు స్వగ్రామం ములపల్లి మరియు కదిరి పట్టణం నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. కదిరి పట్టణానికి చెందిన దేవా అనే యువకుడితో ఆమెకు స్నేహం ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. మైలవరం ఎస్ఐ డాక్టర్ శ్యాం సుందర్ రెడ్డి వివరాల ప్రకారం, బాలిక ఆచూకీపై ఎవరికి సమాచారం ఉన్నా మైలవరం ఎస్ఐ (9121100608) లేదా జమ్మలమడుగు సీఐ (9121100607) నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## గోకవరం సి.హెచ్.సిలో ఘనంగా పోషన్ పఖ్వాడా కార్యక్రమం.

**గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన.**




**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్:: 10** గోకవరం మండలం, గోకవరం. సి.హెచ్.సి నందు పోషన్ పఖ్వాడా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం ఆసుపత్రి సూపరిండెంట్ డా. రామలక్ష్మి ఆధ్వర్యంలో గైనకాలాజిస్ట్ డా.వి. భాగ్యశ్రీ, పెడియాట్రీషియన్ ఝాన్సీ, మరియు డా. మౌనిక సమక్షంలో ఐ.సి.డి.ఎస్ ఎ.సి.డి. పి.ఓ. వరలక్ష్మి గోకవరం సెక్టార్ సూపర్ వైజర్ పెద్దలక్ష్మి, తంటికొండ సూపర్ వైజర్ ఇందిరా రాణి నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఈనెల 9నుండి ఏప్రిల్ 23వరకు జరుగుతాయని మరియు ప్రతీ రోజు వివిధ సెంటర్స్ లో మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమన్వయంగా నిర్వహించ బడతాయన్నారు. ఈకార్యక్రమం లో డా. భాగ్యశ్రీ, డా. ఝాన్సీ గర్భవతులు తీసికోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం మరియు బాలింతలు తీసుకోవలసిన ఆహారము బ్రెస్ట్ ఫీడింగ్, అనుబంధా హారం మరియు పిల్లలలో మైల్ స్టోన్స్, గురించి అక్కడకు వచ్చిన, గర్భవతులకు బాలింతలు తెలిపారు. మరియు ఎదిగేపిల్లలను సెల్ ఫోన్స్ నుండి దూరంగా ఉంచాలని, జంక్ ఫుడ్ కు దూరంగావుండాలని ఆరోగ్య విద్య జరిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డా. సాయికృతి, హెచ్ . వి. రాజేశ్వరి, ఎశీ. పి.హెచ్. ఏ లు పవన్, రమణ, శ్రీనివాస్ ఏ.ఎన్.ఎమ్ లు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## అమ్మవారి గుడి కాలనీలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం నరేష్.**పాతపట్నం నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. శుక్రవారం మండల కేంద్రంలోని అమ్మవారి గుడి కాలనీలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను టీడీపీ మండల అధ్యక్షుడు పైల బాబ్జి,టీడీపీ పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్, ఇతర నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, పాతపట్నం నియోజక వర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రత్యేక దృష్టి సారించారని సైలాడ సతీష్ కొనియాడారు. ప్రజల కనీస అవసరాలైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా, నాణ్యమైన ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. కాలనీ వాసుల దీర్ఘకాలిక సమస్యను దృష్టిలో ఉంచుకుని, ఎమ్మెల్యే చొరవతో ఈ నిధులను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గల్లీలోనూ మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు అక్కంద్ర సన్యాసి, ఆర్ చలపతి, నట్టు స్వామి, శాసనపురి వెంకటరమణ, డోల కుమార్, నక్క మార్కండేయులు, గోరుశెట్టి దుర్గారావు, తాడేల సుధాకర్, లోకేష్, నెయ్యల వెంకీ, త్రినాధరావు, టంకాల సోమేశ్, పి మోహనర రావు, తార విజయ్ కుమార్, చంటి, బుజ్జి, టీడీపీ కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జడ్పీహెచ్ఎస్ చాపర లో తొలి విడత జనగణన శిక్షణ తరగతులు



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 10** మెలియాపుట్టి మండలంలో మే 1 నుండి 30 వరకు జనాభా గణన-2027 లో భాగంగా ఇండ్ల గణన చేపడుతున్నారు.132 నూదీలకు 102 ఏన్యూమరేటర్లు 17 మంది సూపర్ వైజర్లు నియమించారు. దీనిలో భాగంగా ఈరోజు జడ్పీహెచ్ స్కూల్ చాపర లో తొలి విడత జన గణన శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ బడే పాపారావు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. జనాభా గణన కార్యక్రమం ప్రభుత్వానికి అత్యంత కీలకమైందని తెలిపారు. ప్రతి ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు సరైన ప్రణాళికలు సిద్ధం చేయవచ్చన్నారు. ఈ ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్ గా ఎంపి డివో రమణమూర్తి.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**పాతపట్నం మండలం తెంబూరు మేజర్ పంచాయతీలో గల తెంబూరు, పెద్ద లక్ష్మీపురం, పెద్దసరియా పల్లి మూడు గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్ గా పాతపట్నం మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో రమణమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోకు తెంబూరు సచివాలయ సిబ్బంది మూడు పంచాయతీల మాజీ సర్పంచులు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈయనతో పాటు తెంబూరు మాజీ సర్పంచ్ బమ్మిడి సింహాచలం, పెద్ద లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ప్రతినిధి అన్నేపు. ఉమామహేశ్వరరావు, పెద్ద సర్వేపల్లి మాజీ సర్పంచ్ ప్రతినిధి రోణంకి అన్నారావు పాల్గొన్నారు.

## అనంతపురం లో రాయలసీమ ఎత్తిపోతుల పథకం పై సమీక్షా



**ప్రజాజ్యోతి న్యూస్ 10/4/2026 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం లో రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మేధావులు, రాజకీయ నాయకులు, విశ్లేషకులు సమావేశం ఈ కార్యక్రమానికి హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమం లో కెవి రమణ,సీపీ వీరన్న, కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి,మండల కన్వీనర్ బై రెడ్డి రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేసు



**ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం డాక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు, మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామానికి చెందిన వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటన ఆందోళన కలిగిస్తోంది.వివరాలలోకి వెళితే పల్లా బాలుగ్రం (42), బాలుడు, కులం: తోగట, వృత్తి: అడ్వకేట్, దొమ్మరనంద్యాల గ్రామ నివాసి.ఈయన 06-04-2026 తేదీ ఉదయం తన ఇంటి నుండి బయలుదేరి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు. అతని ఆచూకి తెలియరాలేదు. అయితే అదే రోజు ఉదయం తాడిపత్రి వెళ్లే బస్సు ఎక్కినట్లు సమాచారం అందింది.

**పోలీసుల విజ్ఞప్తి:**
ఈ వ్యక్తి ఎక్కడ ఉన్నాడో ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మైలవరం డాక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి కోరారు.

**సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:**
ఎస్ ఐ.మైలవరం: 9121100608
సి ఐ .జమ్మలమడుగు రూరల్ సర్కిల్: 9121100607

**ప్రజలకు విజ్ఞప్తి:**
ఎవరైనా ఈ వ్యక్తి గురించి సమాచారం కలిగి ఉంటే వెంటనే పై నంబర్లకు సమాచారం అందించి కుటుంబ సభ్యులకు సహాయం చేయాలని కోరుతున్నారు. ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

# ప్రైమరీ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం

**ఇంటింటికీ తిరిగి విద్యార్థుల చేర్పుల కోసం ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు**
**ప్రభుత్వ పాఠశాలలో చేరాలని గ్రామస్తులను కోరుతున్న ప్రధానోపాధ్యాయులు**
**దొడియం స్కూల్ టీచర్ల ఇంటింటి ప్రచారం -- అడ్మిషన్లకు ఊపు**
**పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడిలో చేర్పించాలని విజ్ఞప్తి**
**గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న పాఠశాల సిబ్బంది**
**ఇంగ్లీష్ మీడియం, ఉచిత సదుపాయాలపై తల్లిదండ్రులకు వివరాలు**



**ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామంలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌కు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల చేర్పులను పెంచేందుకు గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న 100% ఇంగ్లీష్ మీడియం బోధన, ఎలాంటి అడ్మిషన్ ఫీజులు లేకుండా ఉచిత విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన వంటి అంశాలను గ్రామస్తులకు వివరించారు. ప్రతి తరగతికి ప్రత్యేక ఉపాధ్యాయులు ఉండడం, ప్రతిరోజూ హోంవర్క్ ఇవ్వడం ద్వారా విద్యార్థుల అభ్యాసంపై ప్రత్యేక దృష్టి పెట్టుతున్నట్లు తెలిపారు. అలాగే 5వ తరగతి విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి ఐదు గుడ్లు, వేరుశనగ చిక్కీలు, రాగిజావ అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ద్వారా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, బూట్లు ఉచితంగా అందించడం కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, యోగా, వ్యాయామం వంటి సదుపాయాలు ఉండటం, పరిశుభ్రమైన టాయిలెట్లు, ప్యూరిఫైడ్ త్రాగునీరు అందుబాటులో ఉండటం వంటి విషయాలను వివరించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక బోధన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఇంటింటి ప్రచారంలో పాఠశాల సిబ్బంది, ఎస్ ఎం సి కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొని గ్రామస్తుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచేలా కృషి చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలి

**అన్నమయ్య జిల్లాలో న్యాయవాది హత్యపై నిరసన తెలియజేసిన పాతపట్నం బార్ అసోసియేషన్**





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ఇటీవల వరుసగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులపై మరియు అన్నమయ్య జిల్లా పీలేరులో న్యాయవాదిని హత్య చేయడం అత్యంత దారుణమని పాతపట్నం బార్ అసోసియేషన్ ఖండించింది అలాగే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు గాను చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు వృత్తి ధర్మం నిర్వర్తించినందుకు భౌతిక దాడులు చేయడం అలాగే హత్య చేయడమన్నది అత్యంత హేయమైన చర్య అని తెలియజేస్తూ ఈరోజు విధులను బహిష్కరించి నిరసన చేపట్టడం జరిగింది అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులపై జరుగుతున్న వరుస సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు గాను తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన న్యాయవాదుల “రక్షణ చట్టాన్ని” అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పాతపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉర్లాన దాలయ్య, జనరల్ సెక్రటరీ మద్దిల రమణ,ఉపాధ్యక్షులు గొంటి రామ్మోహన్ రావు,ఏజీపి బుద్దల ఈశ్వర సత్యనా రాయణ,మాజీ ఏజీపీలు మెట్ట రామారావు,గేదెల సూర్యారావు, పి. ఈశ్వర సత్యన్నారాయణ పట్నాయక్, సంపతిరావు రవికుమార్, లుకలాపు యుగంధర రావు,గంగు సుందర రావు, పడ్డ అప్పలనాయుడు, చెంచల రామకృష్ణ,సిష్టు షణ్ముఖరావు, ముక్త అప్పలరాజు శ్రీహరి,బాడాన వెంకటప్పల నాయుడు, కూర్మాపు రామారావు, బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రప్పారప్పా రౌడీల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం!



**నంద్యాల ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** ఆంధ్రప్రదేశ్‌లో సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అసభ్యకర పోస్టులు, విద్వేషపూరిత ఫ్లెక్సీలపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి వంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అంటే ఐదు కోట్ల మంది ప్రజలను అవమానించడమేనని కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. సోషల్ మీడియా కేసుల్లో తనపై జారీ అయిన లుకౌట్ నోటీసులను రద్దు చేయాలని కోరుతూ వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. పోలీసుల వైఫల్యం వల్లే రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు నెలకొన్నాయని హైకోర్టు మండిపడింది. ఒకసారి అరెస్టు అయిన వారు కూడా బెయిల్‌పై బయటకు వచ్చి, మళ్లీ మళ్లీ అవే తప్పులు చేస్తూ పోస్టులు పెడుతుండటంపై న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. నిందితుల పట్ల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లే చట్టం పట్ల భయం లేకుండా పోయిందని అభిప్రాయపడింది. గతంలో న్యాయమూర్తులపైనే దారుణమైన పోస్టులు పెట్టినప్పుడే పోలీసులు కఠినంగా వ్యవహరించి ఉంటే, పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఫ్లెక్సీలపై రాస్తున్న భాషను కూడా హైకోర్టు తప్పుబట్టింది. మేము చేయబోతే విధ్వంసం కోసం ఎదురుచూస్తున్నాం అని ఫ్లెక్సీలపై రాయడం ఏమిటని నిలదీసింది. ఎవరిని ధ్వంసం చేస్తారు? రాష్ట్రాన్నా? లేక ప్రజల్నా? అని పిటిషనర్ తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. ప్రజాస్వామ్యంలో ఇటువంటి విధ్వంసకర ఆలోచనలకు చోటు లేదని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. రాజకీయ విమర్శలు చేయవచ్చు కానీ, వ్యక్తిగత దూషణలు అరాచకాన్ని ప్రోత్సహించే వ్యాఖ్యలను ఉపేక్షించలేమని కోర్టు పేర్కొంది. సజ్జల భార్గవ్ రెడ్డి పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూనే, సోషల్ మీడియా అరాచకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించింది. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని, వ్యవస్థలను కించపరిచే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించింది.

## పోన్నాపురం వద్ద విషాదం



**నంద్యాల ఎప్రిల్ = 10.ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** నంద్యాల జిల్లాసమీపంలోని పొన్నాపురం వద్ద విషాదం నెలకొంది. నిన్న చేపల వేటకు వెళ్లి గల్లంతైన సోహెల్ (15) అనే బాలుడు శుక్రవారం ఉదయం చెక్ డ్యామ్ వద్ద మృతి చెంది కనిపించాడు. ప్రమాదవశాత్తు కాల్వలో మునిగి చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. బాలుడి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## రాత్రికి రాత్రే కారు మాయం చేసిన కేటుగాళ్లు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు**అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో మంజు టాకీస్ దగ్గర పార్కింగ్ చేసి ఉన్న స్కార్పియో వాహనం ని నిన్న రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు రోజురోజుకి దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయి అని పామిడి మండలంలో ప్రజలు వాపోతున్నారు చిన్నబండ్లకు కూడా రక్షణ లేకుండా పోతుంది అలాగే పెద్ద వాహనాలు కూడా రక్షణ లేకుండా పోతుందని బాధితులు వాపోతున్నారు ఇలా ఎన్ని ఘోరాలు చూడాలి అని పామిడిలో ప్రజలు గుసగుసలాడుతున్నారు అలాగే ప్రతి వీధిలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు అలాగే ఈ వాహనం ఎక్కడ కనిపించినా ఈ నెంబర్కు ఫోన్ చేయవలసిందిగా తెలియజేయడమైనది
పేరు..జూ. పుల్లయ్య
9885310483

## దక్షిణ భారత హైకోర్టు అడ్వకేట్స్ క్రికెట్‌లో టైటిల్ గెలిచిన ఆంధ్రప్రదేశ్ జట్టు!..

**కీలక పాత్ర పోషించిన వరరామచంద్రాపురంనివాసి అడ్వకేట్ ధన్నాన జయప్రకాశ్!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)**దక్షిణ భారత హైకోర్టు అడ్వకేట్ క్రికెట్ టైటిల్ బెంగళూరులో నిర్వహించారు. దక్షిణ భారత హైకోర్టు అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్స్ జట్టుఘన విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో తమిళనాడు జట్టును ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ను కలిశారు. అయన విజేత జట్టును అభినందించారు. క్రీడాస్ఫూర్తితోపాటు ప్రతిభను కనబరిచి టైటిల్ సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈవిజయానికి వరరామచంద్రాపురం నివాసి ధన్నాన జయప్రకాశ్,అను డైనమిక్,యంగ్ క్రీడాకారుడు, కీలక పాత్ర పోషించారు. ఆయన అద్భుత ప్రదర్శనతో జట్టుకు విజయాన్ని అందించడంలో ముఖ్యభూమిక వహించారు. జట్టుసభ్యుల సమష్టికృషి, క్రమశిక్షణవల్లే ఈవిజయం సాధ్యమైందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని న్యాయమూర్తి ఆకాంక్షించారు. దూబ క్రాంతికుమార్ సారథ్యం వహించి విజయం సాధించిన ఈజట్టును హైకోర్టు న్యాయవాదులు అభినందనలు తెలిపారు. రాష్ట్రఅడ్వకేట్స్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు పొన్నేరి సురేష్ కుమార్ తెలిపారు. ఈ గెలుపులో భాగస్వామ్యం వహించినవారిలో ఎస్ లక్ష్మీకాంత్, వి దేవానంద్,ఐ యశ్వంత్ కిరణ్ కుమార్, (విజయవాడ),బి.డి నిఖిల్ కుమార్,(వైస్ కెప్టెన్,కడప),సి. హెచ్ చంద్రశేఖరరెడ్డి,మొహమ్మద్ సాజిద్ ముజీబ్,ఎస్కే మొహమ్మద్ మాజ్ (గుంటూరు),సి. హెచ్ సతీష్, ధన్నాన. జయప్రకాష్ (వరరామచంద్రాపురం)పి సురేష్ కూమార్,(విశాఖపట్నం),వి శ్రీకృష్ణ, (ఒంగోలు)ఇ విప్లవజ్యోతి,వి మణికంఠ (కాకినాడ), జి శ్రీనివాసులు (కర్నూలు),వి మనోజ్ (శ్రీకాకుళం)కె తనూజ్ (నూజివీడు) సభ్యులుగా ఉన్నారు.

## చిన్న కందుకూరులో బహుళ అష్టమి వేడుకలు

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 10.ప్రజాజ్యోతి రిపోర్టర్ జి మధుసూదన రెడ్డి** ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరు సమీపంలో ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం బహుళ అష్టమి వేడుకలు జరిగాయి. కాలభైరవ స్వామి, కాళికామాత అమ్మవారికి అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించార. పట్టు వస్త్రాలు పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. ఆళ్లగడ్డ శ్రీరామ దండు భజన సంగం వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది

## శ్రీ కాలబైరవ కాళికామాత కు ఘనంగా విశేస పూజలు

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 10.ప్రజాజ్యోతి రిపోర్టర్ జి మధుసూదన రెడ్డి** ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరు సమీపంలో ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం బహుళ అష్టమి వేడుకలు జరిగాయి. కాలభైరవ స్వామి, కాళికామాత అమ్మవారికి అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించార. పట్టు వస్త్రాలు పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు ఆళ్లగడ్డ శ్రీరామ దండు భజన సంగం వారిచే భజన కార్యక్రమం ఎర్పాటు చేశారు

## ఆళ్లగడ్డలో జనగణన పై శిక్షణ కార్యక్

**ఆళ్లగడ్డ ఏప్రిల్ -10 ప్రజా జ్యోతి ఫోటో జి మధుసూదన్ రెడ్డి** ఆళ్లగడ్డ పట్టణంలోని ఓ కళాశాలలో శుక్రవారం జనగణన పై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జనాభా, గృహాల లెక్కింపు చేపట్టే యామినేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు. మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో రెండో రోజు ముగిసినది. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసమే ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టినది అని అధికారులు పేర్కొన్నారు. పారదర్శకంగా వివరాలు సేకరించాలని సూచించారు.

## ప్రజల సమస్య కై ప్రజా దర్బార్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**పాతపట్నం శుక్రవారం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన “ప్రజా దర్బార్” కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ ప్రజా ధర్బార్ కు, 24 వినతి పత్రాలు వచ్చాయి. భూ వివాదాలు, రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు, వృద్ధులు వికలాంగులు వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని,15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశాను.

# నంద్యాల పట్టణంలో ఉన్న ప్రైవేట్ కళాశాలలో ఎంసెట్, నీట్, జిఇఇవంటి కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

**ప్రైవేట్ కళాశాలలో జేఈ నీట్ ఎంసెట్ వంటి కోచింగ్ ల పేరుతో వేలకు వేలు వసూలు చేస్తున్న కళాశాలలను సీజ్ చేయాలి**

**నంద్యాల జిల్లాలో విద్యా వ్యాపారం ఆపి కోచింగ్ సెంటర్ల లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాలి**

**నంద్యాల జిల్లా డి ఐ ఇ ఒ శంకర్ నాయక్ గారి కి ఫిర్యాదు చేసిన ఎ ఐ యస్ ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు పి ఎర్రిస్వామి**




**నంద్యాల ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ కళాశాలలో విద్య ను వ్యాపారంగా చేస్తూ ఎంసెట్ నీట్ జెఈ వంటి కోచింగ్ ల పేరుతో వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు ప్రధాన పట్టణంలో వెలుస్తున్న కోచింగ్ సెంటర్లు విద్యను అంగడి సరుకు లాగా మారుస్తున్నా కోచింగ్ లంటూ స్పెషల్ కోచింగ్ లో మెటీరియల్స్ వంటి వాటిపై అదనపు ఫీజులు వసూలు చేస్తూ కావున జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కళాశాల తనిఖీలు చేసి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాలలో సీజ్ చేయాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని వాళ్లు డిమాండ్ చేశారు ఎ ఐ యస్ ఎఫ్ నాయకులు సిద్దు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకిచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ఏప్రిల్ =10 ప్రజాజ్యోతి రిపోర్టర్ మధు సూదనరెడ్డి** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన సాగునీటి సంఘాలు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుగంగ ఆయకట్టు రబికింద రైతన్నలకు సాగునీటిని అందిస్తానని గతంలో రైతు సోదరులకు ఇచ్చినహామీమేరకు తెలుగు గంగ ఆయకట్టు ద్వారా రైతన్నలకు సాగునీరు అందించిన ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు సాగునీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్లు, డిసిసి చైర్మన్లు, యమ రమణారెడ్డి, మర్రి పల్లె పాపిరెడ్డి, కృష్ణాపురం మాజీ సర్పంచ్ గోపిరెడ్డి శివారెడ్డి, రఘురాం రెడ్డి, ముత్యాలపాడు రమణారెడ్డి,ఆళ్లగడ్డ టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డిలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని దొరకొట్టాల గ్రామ సమీపంలోని 28వ బ్లాక్ వద్ద తెలుగు గంగ కాలువను వారు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని తెలుగుగంగ ఆయకట్టు కింద దాదాపు 5 ఎకరాల్లో రైతన్నలు పంటలు వేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. తెలుగంగ ఆయకట్టు కింద సాగునీరు ఇవ్వాలని రైతన్నలు ఎమ్మెల్యేను కోరగా వెంటనే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పందించి ప్రత్యేక చొరవ చూపి రైతు సోదరులకు నీరందించాలని కోరగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేక చొరవ చూపి సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి నీటి సమస్యను తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అనంతరం జల వనరుల శాఖ మంత్రి తో మాట్లాడి అధికారులను సమన్వయం చేసుకొని తెలుగు గంగ కాలువ కింద చివరి ఆయకట్టు వరకుసమృద్ధిగా రైతు సోదరులకు నీరు అందించడం వలన ఏ ఒక్క రైతు పంట ఎండిపోకుండా సాగునీరు అందరికీ అందించడం జరుగుతుందని తెలిపారు.మండు వేసవిలో సైతం కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంద న్నారు. నీటిని వృధా చేసుకోకుండా కాపాడుకోవాలని తెలుగు డి ఈ రత్నరాజు, ఏఈ మోహనరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ రామచంద్ర జయ చంద్రారెడ్డిలు, తెలుగు గంగ కెనాల్ లస్కర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## కోవెలకుంట్ల మరియు దొర్నిపాడు సబ్ స్టేషన్ల పరిది ఉ10నుండి మ1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంట్టుది



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి** 11.04.2026 కోవెలకుంట్ల మరియు దొర్నిపాడు మండల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా రేపు రెండవ శనివారం అనగా 11.04.2026 వ తేదీన 33/11ఖ౦ కోవెలకుంట్ల,గుల్లదుర్తి ,కలుగొట్ల మరియు దొర్నిపాడు సబ్ స్టేషన్ పరిధిలో మరమత్తులు చేయడం జరగుతుంది కావున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ అంతరాయము ఉంటుంది కావున మండల ప్రజలు అందరూ గమనించి సహకరించవలసినది గా మనవి.విద్యుత్ శాఖ ఎ ఇ కోవెలకుంట్ల

## మంచి నాయకుని కోల్పోయాం... భూమా జగత్ విఖ్యాత్

**కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న భూమా జగత్**



**చాగలమర్రి , ఏప్రిల్ 10( ప్రజాజ్యోతి న్యూస్ ; )** చిన్న వంగలి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు అడ్వకేట్ గురు శేఖర్ రెడ్డి తండ్రి తిరుపాల్ రెడ్డి(82) ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటు అని ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి భూమా యువసేన నాయకుడు భూమా జగత్ విఖ్యాతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చాలామరి మండలంలోని చిన్నంపల్లి గ్రామానికి చేరుకుని మృతి చెందిన నాయకునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. భూమా కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా తిరుపాల్ రెడ్డి భూమా కుటుంబం వెంటే ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించేవారని , అటువంటి నాయకుని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఈయన వెంట భూమా యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వాతావరణ శాఖచే అత్యవసర హెచ్చరిక జారీ

**-ఎంత ముఖ్యమైన పనులు ఉన్నప్పటికి సాయంత్రం 4 తర్వాతే చూసుకోండి.**

**-గ్రామీణులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి విజ్ఞప్తి.**



**రాయచోటి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** విజయవాడలోని వాతావరణ కేంద్రం ఆంధ్రప్రదేశ్ లో ఏప్రిల్ 19 నుండి 31 వరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అత్యవసర హెచ్చరిక జారీ చేసినందున, రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి తెలియజేశారు. ముఖ్యంగా రైతులు, రైతు కూలీలు తగు జాగ్రత్త వహించవలసినదిగా ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాలు సత్వరమే లభించవు కాబట్టి తగిన జాగ్రత్తలు వహించాలని రంగారెడ్డి తెలిపారు. అత్యవసర పనులు ఉన్నప్పటికీ నాలుగు తర్వాతనే పొలాల దగ్గరికైనా, గొర్రెలు, మేకలు, ఆవులు మొదలైన పెంపుడు జంతువులను మేపుట కొరకైనా, ముఖ్యమైన పనులు ఉన్నప్పటికీ కూడా సాయంత్రం నాలుగు గంటల తర్వాతనే బయటకు వెళ్లాలని సూచించారు. ఆరోగ్యం బాగా లేని వారు, వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు, గుండె జబ్బులు ఉన్నవారు తీవ్రమైన ఎండవల్ల అనారోగ్యానికి గురవుతారు కాబట్టి అటువంటివారు ఉదయము, సాయంత్రం మాత్రమే బయటకు రావాలని సూచించారు.రైతుల యోగక్షేమాలు కోరుకునే రైతుసంఘం సభ్యుడుగా తాను వారికి తెలియజేస్తున్నానని అందరూ తప్పకపై నియమాలు పాటించాలని మరొకమారు రంగారెడ్డి వారికి తెలిపారు.

## ప్రభుత్వ బడుల పరిరక్షణ ప్రతి ఉపాధ్యాయుని బాధ్యత యుటీఎఫ్



**ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ మరియు బలోపేతం కోసం ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా భాగస్వామ్యం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటియఫ్) ఎమ్మిగనూరు మండల రూరల్ అధ్యక్షుడు ఆరేకంటి భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల, ఎర్రకోట గ్రామాల్లో ఉన్నటువంటి నాలుగు ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బడిని కాపాడుకుందాం-ఊరి బడిలో పిల్లలను చేర్పిద్దాం అనే కార్యక్రమంలో భాగంగా యుటియఫ్ వారు రూపొందించిన ప్రచార పోస్టర్లు మరియు కరపత్రాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎ.భాస్కర్ మాట్లాడుతు నమోదు పెంపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయు లు గ్రామాల్లోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు.ఉపాధ్యాయుల పాత్ర విద్యా వ్యవస్థలో ప్రభుత్వ పాఠశాలలు నిలబడాలంటే ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రచారసాగ్రి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ బడుల్లో ఉన్న వసతులు, నాణ్యమైన బోధన గురించి వివరించేలా కరపత్రాలను సిద్ధం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు మోషేరాజు, ప్రమీలరాణి, చిన్న నరసన్న ఉపాధ్యా యులు వంశీకృష్ణ షాకీర్, సురేంద్ర, చంద్రకళ, శ్రీదేవి, భార తి, జ్యోతి, నరసింహులు, ప్రవళిక, రేవతి, అక్బర్, మల్లి కార్జున, కేశన్న, నరేష్, సరోజ, శేకున్ సి.ఆర్.పి. జయ రాముడు మరియు యుటీయఫ్ నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల,కళాశాల మరియు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి.



**నంద్యాల ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** నంద్యాల జిల్లా లోని డోన్ నియోజకవర్గం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది- ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాల మరియు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆర్టీసీ బస్సులు ఆపట్లేదు దీనివల్ల ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు, డాక్టర్లు పక్కనే ఉన్న గురుకుల పాఠశాలకు వచ్చే విద్యార్థినిలు సెలవు రోజుల్లో విద్యార్థినిలను చూడడానికి వచ్చే తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అదేవిధంగా బస్టాండ్ హాస్పిటల్ కు గురుకుల పాఠశాల కళాశాలకు అక్కడికి వెళ్లాలంటే ఆటోలకి వంద రూపాయలు ఇవ్వాల్సిందే. పోయేటప్పుడు వచ్చేటప్పుడు వంద రూపాయలు ఇవ్వాలంటే మొత్తం 200 రూపాయలు పోవడానికి రావడానికి అవుతుంది. నిత్యం చుట్టుపక్కల మండలాల నుండి గ్రామాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలు వైద్యం కోసం వస్తూ ఉంటారు.ఈ ఆటో చార్జీలు వాళ్లకి ఆర్థిక భారంగా అవుతుందని కాబట్టి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర బస్టాప్ ఏర్పాటు చేసి అటుగా వెళ్లే వచ్చే బస్సులు ఆపాలని వారు డిపో మేనేజర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ మండల కార్యదర్శి పృధ్వికుమార్- ఏఐవైఎఫ్ నాయకులు శీను -సాగర్- బాలచంద్రుడు తదతరులు పాల్గోన్నారు

## మాతా శిశు అభివృద్ధికి పౌష్టికాహారం అవసరం..

**కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ .. భాగ్యలక్ష్మి**

**పౌష్టికాహారం గురించి వివరిస్తున్న సిహెచ్ఓ భాగ్యలక్ష్మి**



**చాగలమర్రి, ఏప్రిల్ 10( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మాతా శిశు సంరక్షణ, వారి అభివృద్ధికి పౌష్టిక ఆహారం తప్పక అవసరమని మల్లె వేముల గ్రామం హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నపిల్లలకు మొబైల్ దూరంగా ఉంచాలన్నారు. పిల్లల మానసిక శారీరక పరిపక్వత కోసం చెడు ప్రభావం చూపే వాటిని దూరంగా ఉంచాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలన్నారు. జంక్ ఫుడ్స్ కు బదులుగా శనగలు, పప్పులు, వేరుశెనగ విత్తనాలు, చిరుధాన్యాల పాప్ కార్న్, పండ్లు వినియోగించాలన్నారు. వ్యాధి నిరోధక శక్తి కొరకు కావాల్సిన వాటిని పిల్లలకు అందించాలన్నారు. ఇంకా బయట, ఆడుకునేందుకు అవకాశం ఇస్తే మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఎక్కువ సమయాన్ని చిన్న పిల్లలతో గడిపితే వారి మానసిక పరిపక్వత పెంపొందించబడుతుంది అన్నారు. గర్భవతులు బాలింతలు, చంటి బిడ్డ తల్లులు ఆరోగ్య కార్యకర్తలు అందించే టీకాలను తప్పకుండా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులు, చిన్నారులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఎరువుల వాడకం మంచిది.. మండల వ్యవసాయ శాఖ అధికారి..

**రైతులకు సూచనలు ఇస్తున్న మండల ఏవో రంగా నేతాజీ**




**చాగలమర్రి , ఏప్రిల్ 10( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** అధిక రసాయనిక ఎరువుల కంటే సమతుల్య ఎరువుల వాడకం మంచిదని మండల వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ అన్నారు. శుక్రవారం ముత్యాలపాడు గ్రామంలో' ధర్తీ మాత బచావో' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక రసాయనిక ఎరువుల వాడకం వలన కలిగే నష్టాల గురించి రైతులకు తెలియజేశారు. ఖరీఫ్ సీజన్ లో వాతావరణ పరిస్థితులు మార్పు చెందే అవకాశం ఉందన్నారు. సాధారణ కంటే అధిక వేడి, కరువు వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఋతుపవనాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. సాగునీటి కొరత ఏర్పడి సాగునీటి లభ్యత తక్కువగా అందుతుందన్నారు. వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల పై ఆధారపడకుండా పీఎం డిఎస్ పద్ధతిలో విత్తనాలను గుళికలుగా చేసి తొలకరి వర్షాలు రాకముందే విత్తనాలు చల్లుకోవడం వలన తక్కువ వర్షంతో కూడా మంచి దిగుబడి సాధించవచ్చు అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఘనజీవామృతం, ద్రవ జీవామృతం ద్వారా నాణ్యమైన దిగుబడి సాధించవచ్చన్నారు. రాబోవు ఎల్ నినో వర్ష భావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ పంట సరళిని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, జయరాం రెడ్డి, నరేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యర్రగుంట్ల గ్రామంలోని హజరత్ మస్తానవలీ దర్గా ఉరుసు మహోత్సవం



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి ప్రతినిధి** నంద్యాల జిల్లా శిరివెళ్ల మండంలోని యర్రగుంట్ల గ్రామంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఫాతిహాలు చేయించిన కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి.ధర్మపత్ని శ్రీమతి గంగుల ఇందిరమ్మ

## బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన పోరెడ్డి మనోహర్ రెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలం వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం సహాయ కార్యదర్శిగా కొలిమిగుండ్ల మండలానికి చెందిన పో రెడ్డి మనోహర్ రెడ్డిని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నియమించిన సందర్భంగా ఈ పదవి రావడానికి సహకరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం సహాయ కార్యదర్శి పోరెడ్డి మనోహర్ రెడ్డి తన మీద నమ్మకంతో ఈ పదవిని అందించిన కాటసాని రామిరెడ్డి గారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# బనగానపల్లె గ్రామపంచాయతీ కార్యాలయం మార్పు





**బనగానపల్లె ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి ప్రతినిది** ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు పశువైద్య కార్యాలయం ప్రాంగణంలో సచివాలయం-1 విధులు నూతన పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి త్వరలో మంత్రి బీసీ జనార్ధనరెడ్డిచే భూమి పూజ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి బనగానపల్లె పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా నవాబు కాలం నాటి బనగానపల్లె గ్రామపంచాయతీ కార్యాలయాన్నీ పడగొట్టి నూతన కార్యాలయభవన సముదాయాన్ని నిర్మించే పనుల్లో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోకి మార్పు చేశారు. ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. వివరాలకు వెళితే బనగానపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంను ఈనెల 8వ తేదీ నుంచి ఎంపీడిఓ కార్యాలయం అప్పైర్ లోకి మార్చారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యాలయ విధులన్ని అక్కడినుంచే జరుగుతాయని సంభదిత అధికారులు తెలిపారు. ఇదే క్రమంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్మించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి పార్కును , గ్రామసచివాలయం-1 భవనాన్ని పూర్తిగా తొలగించి అదే ప్రాంతంలో నూతన భవనసముదాయాన్ని నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామపంచాయతీ విధులు ఎంపిడీవో ప్రాంగణంలో, సచివాలయం-1విధులు పశు వైద్యశిబిరం ప్రాంగణంకు మార్పుచేశారు. త్వరలోనే గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం పనులకు మంత్రి బీసీ జనార్ధనరెడ్డి భూమి పూజ చేస్తారని సంబంధిత అధికారులు తెలిపారు. నూతన భవన నిర్మాణం పూర్తయ్యేవరకు ఆయా కార్యాలయ విధులు అక్కడినుంచే జరుగనున్నాయి.

# అన్నదాతకు అన్యాయం చేస్తే సహించేది లేదు!

## నేడు మంత్రి బీసీ జనార్ధనరెడ్డితో సిపిఐ, రైతు సంఘం నేతల చర్చలు

## రాంకో ముట్టడి తాత్కాలిక వాయిదా.. న్యాయం జరగకుంటే ఉద్యమం ఉధృతం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరిక




**నంద్యాల ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** భూమిని నమ్ముకున్న రైతును వంచిస్తూ, కాలుష్యంతో పంటలను నాశనం చేస్తున్న రాంకో సిమెంట్ యాజమాన్యంపై రాజీలేని పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. సుబ్బారెడ్డి, జి. సోమన్నలు స్పష్టం చేశారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 10న చేపట్టదలచిన రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా ఎస్పీల హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 11న (శనివారం) సిపిఐ, రైతు సంఘం నాయకులతో చర్చలు జరిపేందుకు మంత్రి ఆహ్వానించారని, ఈ చర్చల్లో రైతులకు న్యాయమైన పరిష్కారం లభించని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.రాంకో ఫ్యాక్టరీ స్థాపన సమయంలో భూములిచ్చిన రైతులకు 'ఇంటికో ఉద్యోగం' ఇస్తామని నమ్మబలికిన యాజమాన్యం, నేడు స్థానిక యువతను విస్మరించడం దారుణమని నేతలు మండిపడ్డారు. గతంలో ప్రిజం సిమెంట్ పేరుతో సేకరించిన 29 వేల ఎకరాల భూములను ఫ్యాక్టరీ అవసరాల కోసం తీసుకొని, నేడు రాంకో యాజమాన్యం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకోవడం అక్రమమన్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న విషతుల్యమైన కాలుష్యం వల్ల కొలిమిగుండ్ల ప్రాంతంలో వేరుశనగ, బత్తాయి, మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే విష వాయువులను పీల్చి స్థానిక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు."దేశానికి వెన్నెముక అయిన రైతు కన్నా.. పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న కార్పొరేట్ శక్తులే పోలీసులకు ముఖ్యమైపోయారా?" అని వారు సూటిగా ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై సెక్షన్ 30 పేరుతో ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే సమస్యపై రైతులకు రూ. 75 వేల పరిహారం ఇప్పించిన నేటి మంత్రి, ఇప్పుడు అధికారంలో ఉండి కూడా న్యాయం చేయడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యస్. బాబా ఫకృద్దీన్, రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, నాయకులు మురళీధర్, సంజీవులు, జి. లక్ష్మీదేవి, డి. శ్రీనివాసులు, ధనుంజయ్, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు. పోరాటానికి సహకరించిన కొలిమిగుండ్ల ప్రజలకు, రైతులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.

# పందులను అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్యం

**సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్**



**బ్రహ్మంగారి మఠం - ప్రజా జ్యోతి ఏప్రిల్ 10** బ్రహ్మంగారిమఠంలో పందులను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం వారు స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో పందుల బెడద తీవ్రంగా ఉందని నిత్యం భక్తులకు అసౌకర్యం కలుగుతుందని అనేక సార్లు అధికారులకు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీని కారణంగా శుక్రవారం ఉదయం స్థానిక బాలికల హైస్కూల్ లో పందులు విద్యార్థులపై దాడి చేయడం జరిగిందని వారు తెలిపారు. సమయానికి ఉపాధ్యాయులు స్పందిండం వల్ల పెద్ద ప్రమాదమే తప్పిందని వారు అన్నారు. పందులను అరికట్టాలని బయటకు తరలించాలని పలుమార్లు అధికారులకు తెలిపిన, ఆందోళన చేసినప్పటికీ పందులను బయటకు తరలించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు తెలిపారు. పందుల యజమానులతో అధికారులు కుమ్మక్కై విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ పందులను వదలడం వల్ల భక్తులకు, ప్రజలకు, విద్యార్థులకు సమస్యగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందులన్నింటినీ అరికట్టి బయటకు తరలించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి బ్రహ్మంగారిమఠంలో భక్తులకు అసౌకర్యం కలిగించకుండా ఇప్పటికైనా అధికారుల స్పందించి పందులను నివారించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవింద్, హరి లు పాల్గొన్నారు.

# సీతంపేటలో ఘనంగా ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

**ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్**

**(?టి. నర్సాపురం / ప్రజాజ్యోతి)** యువనేత పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు టి. నర్సాపురం మండలం సీతంపేట గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు.

**అంగన్‌వాడీ చిన్నారులకు కానుకల పంపిణీ**

అంగన్‌వాడీ సూపర్వైజర్ మరియు టీచర్ల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది చిన్నారులకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు.

**పిల్లల సౌకర్యార్థం:**

కూర్చీలు,?భోజనం ప్లేట్లు స్పూన్లు మరియు బౌల్స్ అందజేశారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

**గర్భిణీ స్త్రీలకు సీమంతం**

పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మానవతా దృక్పథంతో గర్భిణీ స్త్రీలకు ఘనంగా సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి అవసరమైన పౌష్టికాహార కిట్‌లను అందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు నాలి శ్రీనివాస్ యాదవ్ జీలుగుమిల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు మేకల శ్రీను,తోట బాలు,నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహేష్ యాదవ్ గారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజలకు నిరంతరం సేవ చేసే శక్తిని



భగవంతుడు ఆయనకు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# 13 ఏళ్ల బాలికపై అఘాయిత్యం




**బనగానపల్లె ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి ప్రతినిది** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె పట్టణం లో శుక్రవారం సియంఆర్ పంక్షన్ హాల్ సమీపంలో దారుణ ఘటన చోటు చేసుకుంది 13 ఏళ్ల బాలికను ఒకవ్యక్తి బలవంతంగా బిడ్జి కిందకు తీసుకెళ్లి అఘాయిత్యానికి ఓడి గట్టాడు బాలికను పళ్లతో కొరకడంతో అమెకు తీవ్రరక్తగాయలయ్యాయి బాలిక తమ్ముడు గమనించి కేకలు వేయడంతో స్థానికులు స్పదించి నిందితుని పట్టుకొని చితకబాదారు అనంతరం అతడిని పోలీసులకు అప్పగించారు గాయపడిన బాలికను చికిత్స నిమిత్తము ప్రభుత్వ అసుపత్రికి తీసుకెళ్లారు పోలీసులు కేసు నమెదు చేసి దర్యప్తు చెస్తుంన్నారు

# అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించుకుందాం

**కరపత్రాలను ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి,దళిత సంఘాల నాయకులు**



**హొళగుంద, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి న్యూస్**-డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని, హొళగుంద మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో,శుక్రవారం మండల పరిధిలోని వందవాగిలి, గజ్జహళ్లి గ్రామాల్లోని దళిత నాయకులను కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి వేడుకల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెంచప్ప, పంచగుండిగ వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేస్తామని అన్నారు..అంబేద్కర్ బాటలో నడవాలని ఆకాంక్షిస్తూ, మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేరరహితసమాజానికి మీవంతు సహకారం అందించాలి!..

**యువతమత్తుకు బానిసకాకుండా కెరీర్ పై దృష్టిపెట్టాలి!..**

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి!..**

**ఎస్సై ఎస్.కె. సాధిక్!..**






**వి.ఆర్.పురం,ఏప్రిల్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)**యువత మత్తు పదార్ధాలకు బానిసకాకుండా నేర రహితసమాజానికి మీవంతు సహకారం అందించాలని ఎస్సై ఎస్.కె సాధిక్,యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం వరరామచంద్రాపురం, మండల పరిధిలోని ఉమ్మడివరం గ్రామంలో యువతకు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్.కె సాధిక్, మాట్లాడుతూ,రోడ్డు భద్రత, మహిళలపై జరుగుతున్న నేరాలు, "ఫోన్ యాప్ ల్లో"సైబర్ నేరాలు,మోసాలపై యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువుకున్న యువత కెరీర్ పై దృష్టి పెట్టాలని ఉన్నత శిఖరాలను అందుకోవాలని విజ్ఞప్తి చేశారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.డ్రైవింగ్ చేసే ప్రతీ ఒక్కరూహెల్మెట్ ధరించి వెహికిల్ డ్రైవ్ చేయాలన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.గ్రామాల్లో పేకాట,కోడి పందాలు,ఏలాంటి కార్యక్రమాలు నిర్వహించినా వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్ధాలకు అలవాటు పడితే యువత భవిష్యత్ డైలమాలో పడుతుందని, మత్తువీడాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహనా కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది. గ్రామస్తులు,యువత భారీగాపాల్గొన్నారు.

# భూములు చదును చేసి సాగునీరు ఇవ్వకుండానే కాలనీలోకి వెళ్లమంటారా..?

**బొజ్జరాయిగూడెం నిర్వాసితుల సమస్యలపై సీపీఎం మండల కమిటీ ఆగ్రహం**





**కూనవరం, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన బొజ్జరాయిగూడెం గిరిజనులకు ప్రభుత్వం కేటాయించిన భూములను సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, గ్రామస్తులు కలిసి పరిశీలించారు. ఇచ్చిన భూముల్లో ఉన్న చెట్లను తొలగించి చదును చేసి సాగుకు అనుకూలంగా మార్చి, సాగునీటి వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సరిహద్దులు చూపించి పట్టాలు ఇవ్వాలి ఇప్పటికే కేటాయించిన భూములకు స్పష్టమైన సరిహద్దులు చూపించి పట్టా పాస్ పుస్తకాలు వెంటనే అందజేయాలని, ఆ భూములను 1బి నమోదు పత్రంలో తక్షణమే చేర్చాలని కోరారు. ప్రతి గిరిజన రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పునరావాస కాలనీలో సదుపాయాల కొరత ఎటపాక మండలం రాయన్నపేట పునరావాస కాలనీలో తాగునీరు, విద్యుత్, రేషన్ కార్డులు, ఉపాధి కార్డులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన తరువాతే అక్కడికి వెళ్తామని నిర్వాసితులు స్పష్టం చేశారు. గ్రామ సభలో భూమిని చదును చేసి సాగునీరు కల్పిస్తామని నమ్మబలికి, ప్రస్తుతం ఆ హామీలు అమలు చేయకుండా జూన్ నెలలోనే కాలనీలోకి వెళ్లాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వంపై సీపీఎం విమర్శలు ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మాట్లాడుతూ, 2016 నుండి ప్యాకేజీల పేరుతో సంక్షేమ పథకాలు అందకుండా నిర్వాసితులను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. సాగుకు పనికొచ్చేలా భూమిని అభివృద్ధి చేయకుండానే కాలనీలోకి వెళ్లమని చెప్పడం అన్యాయమని ప్రశ్నించారు."2027 నాటికి ప్రాజెక్టు పూర్తి ఎలా?" కూనవరం మండలంలో 2016 నుండి ఒక్క గ్రామానికీ సరైన సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వం మిగతా గ్రామాలకు ఎలా కల్పిస్తుందని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో 2027 నాటికి ప్రాజెక్టు పూర్తి కాదని, మండలంలోని గ్రామాలు నీటిలో మునిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగులపాడు మాజీ సర్పంచ్ బి. రామారావు, పెద్దార్కూరు మాజీ సర్పంచ్ మడకం నాగమణి, మోసం హరీష్, పులి వసంత్, గుండం బాబురావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 3వ ఎడిషన్ సి ఎస్ ఆర్ సమ్మిట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** సామాజిక అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థల పాత్ర కీలకం ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలి పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ పిలుపు. శ్రీకాకుళం జిల్లా సమగ్ర అభివృద్ధికి సియాస్ నిధులే చోదకశక్తి సిఎ స్ సమ్మిట్‌లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆకాంక్ష శ్రీకాకుళం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా పరిపాలన సంయుక్తంగా నిర్వహించిన సి ఎస్ సమ్మిట్ 3వ ఎడిషన్". ఫ్రమ్ చేంజ్ టు లిగేసి ఎండురింగ్ ఇంపాక్ట్ సిస్టమిక్ ట్రాన్సఫరె మెషన్ అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవింద రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.. సామాజిక మార్పు కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యతను సి ఎస్ ఆర్ గుర్తించి స్వచ్ఛంద సంస్థలతో చేతులు కలిపినప్పుడే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రసంగంలోని కొన్ని ముఖ్యాంశాలు

**స్థిరమైన మార్పు:** "మనం చేసే అభివృద్ధి పనులు కేవలం ప్రస్తుతానికి మాత్రమే పరిమితం కాకుండా, రాబోయే తరాలకు ఒక గొప్ప వారసత్వాన్ని లిజెసీ అందించేలా ఉండాలి. సిస్టమిక్ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారానే ఇది సాధ్యం.



**సమన్వయ వేదిక:** కార్పొరేట్ కంపెనీలు మరియు యన్ జి ఓ లను ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమని, దీనివల్ల నిధుల వినియోగం పారదర్శకంగా మరియు లక్ష్యిత వర్గాలకు చేరువగా ఉంటుందని ఆయన తెలిపారు.



**జిల్లా అభివృద్ధి:** శ్రీకాకుళం జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, విద్యా, వైద్య రంగాలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు ఎంతో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు , సహచర ఎమ్మెల్యేలు జిల్లా అధికారులతో పాటు పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## ఆదివాసీల వరాల చెట్టు!.. ఇప్ప చెట్టు!..







**వి.ఆర్.పురం,ఏప్రిల్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆదివాసీలకు వరాలచెట్టు ఇప్పచెట్టు. ఇప్పచెట్టును దేవాతావృక్షంగా గిరిజనులు కొలుస్తారు,ఆరాధిస్తారు. అడవుల్లో నివశించే గిరిజనులకు ఈవృక్షం ఎంతోజీవనాధారంగా ఉంటుంది. పండుగలను ఇప్పచెట్టుక్రిందనే ఎక్కువగా చేస్తారు. ఈచెట్టుఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పపూలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఆలయాల్లో ప్రసాధాల్లో విరివిగా ఉపయోగిస్తారు. మార్చినెలనుండి ఇప్పపూలు రాలడం మొదలవుతాయి. ఇప్పసారా తయారీలో ఇప్పపువ్వు రారాజునే చెప్పాలి. రుచిలో,శుచిలో,మత్తులో ఇప్పసారా రూటే సపరేట్,ఏది ఏమైనా ఏజెన్సీ ఆదివాసీ గిరిజనులకు అద్భుతమైన ఆదాయాన్ని ఇచ్చే దేవాతావృక్షంగా ఇప్పచెట్టుకి అద్భుతమైన పాలోయింగ్ ఉంది. మనభారత ప్రధానినరేంద్రమోడీ, కూడా ఇప్పపూల లడ్డుని తిని అద్భుతంగా ఉందని ప్రశంశించారు.

## పాఠశాలల్లో సౌకర్యాలపై రాజీ పడొద్దు ఎంపీడీవో శ్రీనివాస్ బాబు

**బొడిగూడెం, చెగొండపల్లి గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు**

**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** పోలవరం మండలంలోని విద్యార్థుల సంక్షేమం మరియు విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సిహెచ్. శ్రీనివాస్ బాబు శుక్రవారం విస్తృత పర్యటన చేపట్టారు. బొడిగూడెం, చెగొండపల్లి గ్రామాల్లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ( టి డబ్ల్యు ఏ) పాఠశాలలు మరియు వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**నాణ్యమైన భోజనం.. పరిశుభ్రమైన వాతావరణం**

ఈ పర్యవేక్షణలో భాగంగా ఎంపీడీవో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. భోజనం నాణ్యత విషయంలో ఎటువంటి నిబంధనలు అతిక్రమించకూడదని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వసతి గృహంలోని పడక గదులను పరిశీలించి, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

**మౌలిక సదుపాయాల సమీక్ష**

పాఠశాలల్లోని కీలక వసతులపై ఆయన సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

**తాగునీరు వైద్యం:**

విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని, వైద్య సదుపాయాల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

**పారిశుద్ధ్యం:**

బాత్రూమ్‌లు మరియు టాయిలెట్ల నిర్వహణను పరిశీలించి, పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. మరమ్మతులకు తక్షణ ఆదేశాలుదవసతి గృహ వార్డెన్‌తో







నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలు ఎంపీడీవో దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా హాస్టల్ గదుల పైకప్పు మరియు ఫ్లోరింగ్ దెబ్బతిన్నాయని, వాటికి తక్షణమే మరమ్మతులు అవసరమని వార్డెన్ వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ బాబు, మరమ్మతు పనులకు సంబంధించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

"విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు."
సిహెచ్. శ్రీనివాస్ బాబు, ఎంపీడీవో

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వసతి గృహ నిర్వాహకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హెబ్బటంలో 27 నుండి దేవర ఉత్సవాలు



॥ శ్రీ శక్తి సవారమ్మదేవి లక్ష్మమ్మదేవి ప్రసన్న ॥

శ్లో॥ స్వర్వస్వరూపే సర్వేశి సర్వశక్తి సమన్వితే ।
భయేభ్యస్త్రాహినోదేవి దుర్గాదేవి నమోస్తుతే ॥

హెబ్బటం గ్రామం నందు కొలువైన

శ్రీ శక్తి సవారమ్మదేవి లక్ష్మమ్మదేవి జాతర (ద్యావర) ఆహ్వాన పత్రిక

( తేది: 27-4-2026 నుండి తేది: 29-4-2026 వరకు)

భక్త మహాశయులారా ... !

స్వస్తిశ్రీ శ్రీపరాభవనామ సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి తేది: 27-4-2026, సోమవారము నుండి వైశాఖ శుద్ధ త్రయోదశి తేది:29-4-2026, బుధవారము వరకు " **శ్రీ శక్తి సవారమ్మ దేవి, లక్ష్మమ్మదేవి జాతర ద్యావర మహోత్సవము**" ఈ క్రింద తెలిపిన విధముగా జరుపుటకు దైవజ్ఞులు నిశ్చయించినారు.

కార్యక్రమ వివరములు

**తేది: 27-4-2026, సోమవారము** ఉదయం 8-00 గంటల నుండి శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహవచనము జరుగును. తదుపరి రాత్రి 10-00 గంటలకు శ్రీదేవి గృహము నుండి రథోత్సవము గ్రామవీధుల గుండా బయలుదేరి తిరిగి మంగళవారము ఉదయం 4-00 గంటలకు దేవాలయం చేరును.

**తేది: 28-4-2026, మంగళవారము** ఉదయం 5-00 గంటలకు మేటి కుంభోత్సవం తదుపరి మిగిలిన కుంభోత్సవాలు వరుసగా జరుగును.

**తేది: 29-4-2026, బుధవారం** సాయంకాలం 6-00 గంటలకు శ్రీ శక్తి సవారమ్మదేవి లక్ష్మమ్మ దేవి మూలశక్తినిధి తేరు జరుగును.

కావున భక్తాదులందరు పై కార్యక్రమములలో పాల్గొని, శ్రీ శక్తి సవారమ్మదేవి లక్ష్మమ్మదేవి కృపకు పాత్రులై ధన్యులగుదురని కోరుచున్నాము.

ఇట్లు
కార్యనిర్వాహకులు
గ్రామపెద్దలు మరియు
సమస్త గ్రామ ప్రజలు

అందరికీ ఆహ్వానం

శ్రీ శక్తి సవారమ్మదేవి లక్ష్మమ్మ దేవి భక్తమండలి
హెబ్బటం గ్రామం
(హోళగుంద మం॥ కర్నూలు జిల్లా)

**ముఖ్యగమనిక:** ద్యావరకు విచ్చేయు భక్తులందరూ క్రమశిక్షణతో, భయభక్తులతో జాతర మహోత్సవంలో శాంతియుతంగా పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము.

**సూచన :** దేవాలయమునకు విరాళములు చెల్లించువారు కమిటీ సభ్యులకు చెల్లించి తగిన రసీదు పొందవలెను.

MNG ADN మంజునాథ - ఆదోని @ 9516779655

**హోళగుంద,ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుంద మండలం హెబ్బటం గ్రామంలో వెలసిన శ్రీ శక్తి సవారమ్మ దేవి, లక్ష్మమ్మ దేవి దేవర మహోత్సవాలు ఈ నెల 27 నుండి 29 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయని గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ మేరకు గ్రామ పెద్దలు మరియు భక్తమండలి సభ్యులు జాతర కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తూ ఏప్రిల్ 27 న సోమవారం ఉదయం 8:00 గంటలకు శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహవచనములతో వేడుకలు ప్రారంభమవుతాయనీ,అదేరోజు రాత్రి 10:00 గంటలకు శ్రీదేవి గృహం నుండి రథోత్సవం ప్రారంభమై గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి, మరుసటి రోజు మంగళవారం ఉదయం 4:00 గంటలకు దేవాలయానికి చేరుకుంటుందని తెలిపారు. ఏప్రిల్ 28 న మంగళవారం ఉదయం 5:00 గంటలకు మేటి కుంభోత్సవం, అనంతరం వరుసగా మిగిలిన కుంభోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 29 న బుధవారం సాయంత్రం 6:00 గంటలకు శ్రీ శక్తి సవారమ్మ దేవి, లక్ష్మమ్మ దేవి మూలశక్తి నిధి తేరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు మరియు భక్తమండలి కోరారు. జాతరకు వచ్చే భక్తులు క్రమశిక్షణతో, భక్తిశ్రద్ధలతో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఆలయానికి విరాళాలు ఇచ్చే వారు కమిటీ సభ్యులకు చెల్లించి రశీదు పొందాలని సూచించారు.

## పాడి పరిశ్రమ ద్వారా రైతుల అభివృద్ధి.




**ఆళ్లగడ్డ ఎప్రిల్= 10 ప్రజాజ్యోతి ప్రతినిది** పాడి పరిశ్రమ ద్వారా రైతులు అభివృద్ధి చెందుతారని హెరిటేజ్ సంస్థ రీజినల్ హెడ్ నాగప్పరావు, ఏరియా మేనేజర్ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ముత్తలూరు గ్రామంలో పాడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పరిశ్రమ వ్యవసాయానికి ప్రత్యామ్నాయ రంగం అని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం లో నష్టాలు చవిచూసిన వారు పాడి పరిశ్రమ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నారని అన్నారు. రైతుకు నేరుగా ఖాతాల్లో వారి సొమ్మును చేరేలా చేస్తున్నామని దీని వలన దళారి వ్యవస్థ ను రూపుమాపడానికి హెరిటేజ్ సంస్థ చిత్తశుద్ధితో ఉందన్నారు. అనంతరం ముత్తలూరు గ్రామం లోని హెచ్పిసి సెంటరు హెరిటేజ్ సంస్థకు పాలను పంపిస్తున్న రైతులలో అధిక ఉత్పత్తి చేసిన రైతులు పాపయ్య , ఆది నరసింహుడు, సుబ్రమణ్యం లకు మెమెంటో అందచేసి సన్మానించారు. ప్రస్తుతం మార్కెట్లో ప్రభుత్వ డెయిరీ ల ఇచ్చే ధరతో పోలిస్తే హెరిటేజ్ సంస్థ 8 రూ.. అధికంగ ఇస్తుందన్నారు . పాల ఉత్పత్తి చేస్తున్న రైతులు విరివిగా దానా, కాల్షియం వంటివి వాడటమే కాకుండా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు, చికిత్స అందించాలి అనే విషయాలను వివరించారు. ఈ సందర్భం గా హెరిటేజ్ సంస్థ అధికారులను పాడిపరిశ్రమ రైతులు ధన్యవాదములు తెలియచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లిఖార్జున రావు బనగానపల్లె, మేనేజర్, శివారెడ్డి అయ్యలూరు మెట్ట మేనేజర్, ముత్తలూరు గ్రామం పాడిపరిశ్రమ రైతులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ : బి ఎస్ వి ప్రసాద్** అన్నవరం గ్రామంలో మురళిరాజు పర్యటన పులపకూరి జయమ్మ గారిని పలకరించిన మురళిరాజు శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో బూర్తి నానాజీ గారి అక్క లిపులపకూరి జయమ్మ ఇటీవల కాలంలో ఆపరేషన్ చేయించుకున్నారని తెలిసి వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులుడ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ ,అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ ,వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు గంపల సత్తిబాబు పలివెల ఈశ్వరరావు పలివెల కొండలరావు ,గూల్లా ఆనంద్ గంపల జయగంగరాజు కొంది సూరిబాబు ఎంపీటీసీ సేంద్రిపు భాస్కర్ రావు బొల్లు నాగేశ్వరరావు ,కోలా తాతబాబు జువ్వల దొరబాబు ,గోనగల అజయ్ వార్డ్ నెంబర్ తాతపూడి బుజ్జి వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెర్రి రేవు వేలంపాటలో ఉద్రిక్తతలు భారీ ధరతో ముగింపు







**కూనవరం, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** కూనవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం కూనవరం -- రుద్రమకోట గ్రామాల మధ్య గోదావరి నదిపై ఉన్న పెర్రి రేవు వేలంపాట తీవ్ర ఉద్రిక్తతల నడుమ నిర్వహించారు. వేలంపాటలో మొదటి హెచ్చు పాటదారుగా కరటం రాజమ్మ (పాపారావు భార్య) రూ. 89,30,000 లకు రేవును దక్కించుకోవడం జరిగింది. ఈమె ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రామవరం పంచాయతీకి చెందినవారు. అధికారుల సమక్షంలో వాగ్వాదం వేలంపాట సందర్భంగా అధికారులు, రాజకీయ నాయకులు మరియు ప్రజల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో కార్యక్రమం కొంతసేపు రసబాసగా మారింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడికక్కడే చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కూనవరం డిప్యూటీ ఎంపీడీవో మరియు ప్రత్యేక అధికారి జగన్నాధ రావు, గ్రామ సచివాలయ వ్యవస్థ డిప్యూటీ ఎంపీడీవో, వేలేరుపాడు ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. చివరకు అధికారుల పర్యవేక్షణలో వేలంపాటను పూర్తి చేశారు.

## పేకాటపై పోలీసుల దాడి 7 మంది అరెస్ట్



**ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి మైలవరం** మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్ట్ చేశారు. రాబడిన సమాచారం మేరకు, గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుకవైపు ఉన్న కంపచెట్ల కింద కొందరు వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు గుర్తించిన మైలవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ డాక్టర్ సి. శ్యాంసుందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాటలో పాల్గొంటున్న 7 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 52 పేకముక్కలు మరియు రూ. 16,170 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక చేస్తూ, జూదం వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనకుండా ఉండాలని సూచించారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయయుల రాష్ట్ర విద్యా సదస్సు విజయవంతం చేయండి

:-యుటిఎఫ్. కూనవరం



**కూనవరం ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి )** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫేడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 12 ఏప్రిల్ 2026 న రంపచోడవరం లో జరిగే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు ను విజయవంతం చేయాలనీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా ఆశ్రమ బాలికల పాఠశాల నర్సింగపేట పాఠశాలలో యుటిఎఫ్. కూనవరం మండల శాఖ బృందం క్యాపెయిన్ చేస్తూ ఉపాధ్యాయుల సమస్యలు సేకరణ కొరకు యుటిఎఫ్. అధ్యక్షులు ఎ. నాగేశ్వరావు గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడుతూ బోధన చేయాల్సిన ఉపాధ్యాయులు వార్డెన్ గా పనిచేయాల్సివస్తుందని,కనీస వసతులు లేని హాస్పిటల్ రాత్రి డ్యూటీల పేరుతో ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురిచేయడం సరికాదు. అధికారుల వైఖరి వల్ల నాణ్యమైన విద్యకు గిరిజన విద్యార్థులు దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కొరకు రంపచోడవరం లో జరిగే రాష్ట్ర విద్యా సదస్సు కు భారీ సంఖ్యలో ఉపాధ్యాయలు హాజరు కావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయలు కాంతమ్మ, రీనా రాయ్, రమాదేవి, సీత కుమార్,కౌసల్య,దేశయ్య పాల్గొన్నారు.

# బోడె రామచంద్ర యాదవ్ చేసే ఆమరణ నిరాహార దీక్ష విజయవంతం కావాలి

-గొంప శివకుమార్

--లింగంపర్తి దుర్గాదేవి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ నెల 11వ తేదిన తలపెట్టబోయే ఆమరణ నిరాహార దీక్ష విజయవంతం అవ్వాలని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ బీసీవై ఇంచార్జ్ గొంప శివ కుమార్ యాదవ్ ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో వెలసిన దుర్గాదేవి గుడిలో అయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ బీసీ కులాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తమ పార్టీ అధినేత చేయబోయే నిరాహార దీక్ష విజయవంతంగా జరగాలని పూజలు నిర్వహించమన్నారు.ఈ కూటమి ప్రభుత్వానికి ఎన్నో మార్లు మొరపెట్టుకున్న బీసీలకు నిధులు విషయంలో నిమ్మకునీరేత్తనట్టు వ్యవహారిస్తున్నదని అందుకే ఈ నిరాహార దీక్ష చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అధిక సంఖ్యలో బీసీ జనాభా ఉన్నా కానీ ఏ ప్రభుత్వం వచ్చిన బీసీలకు అన్యాయమే జరుగుతుంది అన్నారు.ఓట్లు వేసే సమయంలో ఏదేదో మాయ మాటలు చెప్పి నమ్మబలికి ఓట్లు వేయించుకుంటున్నారు కానీ నిధులు కేటాయించే సమయంలో మాత్రం బీసీలను పట్టించుకోవడం లేదన్నారు.బీసీలకు అండగా నిలబడతూ బీసీ జనాభాకు న్యాయం చేయడానికి వచ్చిన పార్టీ భారత చైతన్య యువజన పార్టీ అన్నారు.అంతేకాదు బీసీలు ఏ ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ వారిని పని వాడిలా వాడుకుంటుందే తప్ప కనీసం నామినేటెడ్ పదవులు కూడా నోచుకోలేని దుస్థితిలో ఉన్నామని,ఇప్పటికైనా వీళ్ళ కుటుంబ పాలనలో ఎంత మోసం చేస్తున్నారో బీసీ నాయకులు అర్ధం చేసుకుని రామచంద్ర యాదవ్ కి ప్రత్యేక్షంగా,పరోక్షంగా మద్దత్తు ఇచ్చి మన బీసీ మనుగడను కాపాడుకోవాలని శివ కుమార్ అన్నారు.తన ప్రాణాన్ని పణంగా పెట్టి బీసీల అభివృద్ధి కోసం పోరాడుతున్న రామచంద్ర యాదవ్ నిరాహార దీక్షకు హాజరై విజవంతం చేయాలనీ కోరుతున్నా అన్నారు.ఈ కార్యక్రమం లో కిర్లంపూడి యాదవ్ సంఘం అధ్యక్షులు నైదాన రఘు,కుండల శ్రీను,పితాని వీర్రాజు,పితాని శ్రీనివాస్,దాడి శ్రీనివాస్,గోళ్ళ శ్రీనివాస్,కప్పల శ్రీనివాస్, సానబోయిన ఆదిబాబు,కర్రి బాబీ,దాడి రమణ, రాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను (సిహెచ్‌సి) సందర్శించిన రాష్ట్ర బాలల కమిషన్ సభ్యులు గాంధీబాబు








**చింతూరు ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి** రాష్ట్ర బాలల కమిషన్ సభ్యులు వి. గాంధీ బాబు, చింతూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)లో అందిస్తున్న బాలల ఆరోగ్య సంరక్షణ సేవలను సమీక్షించేందుకు అధికారికంగా సందర్శించారు.తన పర్యటన సందర్భంగా, ఆయన ఎస్ఎన్ సియు (ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం) ఎన్ఆర్సి (పోషకాహార పునరావాస కేంద్రం) సేవల పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డితో మాట్లాడి, ఈ విభాగాల మొత్తం పనితీరు మరియు సేవల సమీక్షించారు.పౌష్టికాహార లోపంతో ఉన్నా పిల్లలను గుర్తించి అంగన్వాడీ టీచర్లు పోషకాహార పునరావాస కేంద్రం, సిహెచ్సి చింతూరు కు తీసుకువచేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ని కోరారు. అనంతరం పోషకాహార పునరావాస కేంద్రని పరిశీలించారు, అక్కడ అందిస్తున్న ఆరోగ్య సేవలు, పౌష్టికాహారం అందించే విధానం గురించి సూపరింటెండెంట్ డా కోటిరెడ్డి వివరించారు. గాంధీ బాబు, తక్కువ బరువుతో (1 కిలో) జన్మించిన ఒక విషమ పరిస్థితిలో ఉన్న శిశువుతో సహా, నవజాత శిశువుల పరిస్థితి, పురోగతి గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎన్ సియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్, అందించిన చికిత్స, శిశువు ఆరోగ్యంలో గమనించిన మెరుగుదల గురించి వివరించారు. సభ్యులు ఈ వివరాలను ధృవీకరించుకుని, అందిస్తున్న సంరక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్ఎన్ సియు లోని సేవల నాణ్యతను ప్రశంసించారు. యూనిట్ చక్కగా పనిచేస్తూ, నవజాత శిశువులకు సమర్థవంతమైన సంరక్షణను అందిస్తోందని వ్యాఖ్యానించారు.అంతేకాకుండా, ఆయన పిల్లల ఔట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ రిజిస్ట్రేషన్లు, నిర్వహణను సమీక్షించారు. రోగి రికార్డులు మరియు సేవల పంపిణీకి సంబంధించి ఆయన ఆసుపత్రి అధికారులతో సంభాషించారు ఆసుపత్రిలో ఓ పి, ఐ పి సేవల సరైన నిర్వహణ, యాజమాన్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర బాలల కమిషన్ సభ్యులు సేవలు, మౌలిక సదుపాయాలలో కొన్ని లోపాలను కూడా గుర్తించారు. రాబోయే ఆరు నెలల్లోగా ఈ లోపాలను పరిష్కరించడానికి, సరిదిద్దడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.మొత్తంమీద, ఈ ప్రాంతంలోని పిల్లలకు, తల్లులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ఆసుపత్రి సిబ్బంది, పరిపాలన చేసిన కృషిని వి. గాంధీ బాబు ప్రశంసించారు.ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డా కోటిరెడ్డి, ఐ సి డి ఎస్ – పిడి శ్రీమతి ఉమా, సి డి పి ఓ శ్రీమతి జయలక్ష్మి, డి సి పి ఓ డా సాధు, ఎస్ ఎన్ సి యు మెడికల్ ఆఫీసర్ డా మహేష్, డా స్పందన, డా శివ ఆర్థోపెడిక్, డా రమణరావు గైనిక్ , డా శశికళ గైనిక్, డా దివ్య, డా జలపతి, డా భరద్వాజ్, సిబ్బంది పాల్గొన్నారు

# కరిగిన మంచు పల్లకి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి** రాష్ట్రంలో ప్రజలందరినీ ఆశల (మంచు) పల్లకిలో ప్రయాణింపచేసి ప్రతి ఒక్క వర్గానికి కులానికి న్యాయం చేస్తామని ప్రతి ఒక్కరిని పల్లకిలో ఊరేగించేలా అభివృద్ధి చేస్తామని చెప్పి మభ్యపెట్టి అమాయకులైనటువంటి ప్రజలను మంచు పల్లకిని ఎక్కించి మధ్య దారిలో చేతులెత్తేసి నవ్వుతూ తన దారి తను చూసుకుని నమ్ముకున్న నాయకులను సైతం నట్ట నడి ఏటిలో ముగిసినటువంటి మహా నాయకుని పుత్రరత్నం ఆనాటి ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రజలలో విశ్వాసం పోయిందని తెలుసుకున్న తర్వాత విచక్షణను కోల్పోయి పిచ్చివాడిలా ప్రజల మీద మరియు ప్రతిపక్ష పార్టీల మీద విరుచుకుపడి నాడు అధికారంలో చేసినటువంటి తప్పులకు ప్రస్తుత రాజకీయ ముఖచిత్రంలో వైసీస్ తన ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చుకుంది. ప్రజా వ్యతిరేకత నమ్ముకున్న నాయకులలో విశ్వాసాన్ని కోల్పోవడం , వైసీపి పతనానికి దారితీసాయని భారీ నౌక భారీ నౌక సైతం చిన్నపాటి రంధ్రానికి భయంకరమైనటువంటి మూల్యానికి చెల్లించుకోవాల్సి వస్తుందని. అటువంటి తప్పే నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారు చేశారని ఇప్పుడు ఆ తప్పును సరిదిద్దుకోపోగా మరింత మేధావిగా అభివర్ణించుకుంటూ మరెన్నో తప్పులు చేయటానికి మీ సిగ్గుగా ప్రయత్నం చేస్తున్నారని సొంత పార్టీ నేతలే చర్చించుకోవడం హాస్యాస్పద విషయం ఉట్టికెక్కలేని అమ్మ స్వర్గానికి ఎక్కిస్తానని చెప్పిన మాటలతో అద్భుతం అయినటువంటి ప్రపంచ రాజధాని అమరావతిని కోల్పోయేలా చేసింది రాజధాని విషయంలో స్పష్టత లేకుండా మూడు రాజధానులు అంటు గందరగోళం సృష్టించాడు 30 సంవత్సరాలు తనకు తన పరిపాలనకు తిరుగులేదని చెప్పి నేడు 11 సీట్లకు పరిమితమై ఇంకా బుద్ధి తెచ్చుకోకుండా రాష్ట్ర ప్రజలను అభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. తాను మాట్లాడే మాటలకు పార్టీ నడిపే విధానాన్ని జీర్ణించుకోలేని నాయకులు వాటిని వీడే ప్రయత్నం చేసి వలసలు వెళ్ళిపోతున్నారు, జగన్మోహన్ రెడ్డి పార్టీ విధానాల పట్ల అనుసరిస్తున్న అటువంటి తీరును చూసి భవిష్యత్తులో పార్టీ పుంజుకునే మార్గం కనిపించక ద్వితీయ శ్రేణి నాయకుల సైతం తరలు పట్టుకొని అధికార పార్టీ వైపు చూడడం మొదలుపెట్టారు, ఈ విషయాలన్నీ గమనించని తెలుగు ప్రజలు అమాయకంగా 2019 నుండి 24 వరకు అధికారాన్ని కట్టబెట్టి తాము కూర్చున్న కొమ్మనే తాము నరుకునట్లుగా భావించి తిరిగి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం మరియు భవిష్యత్ నాయకుడు అయినటువంటి లోకేష్ గారి నాయకత్వం పట్ల విశ్వాసం చూపించి చరిత్రలో వినలేని విధంగా పార్టీకి గౌరవప్రదమైనటువంటి సీట్లను గెలిచేలా ఓట్లు వేసి భవిష్యత్తును కూడా తీర్చిదిద్దాలని తెలుగు రాష్ట్రం యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడు ఒక చంద్రబాబు నాయుడు గారిని నమ్మి సంపూర్ణ విశ్వాసంతో రాబో అన్ని ఎన్నికలలో మరియు భవిష్యత్తులో శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వం నందు కూడా తెలుగు రాష్ట్రాన్ని అప్పజెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారని పత్రికాముకంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు తెలియపరిచారు

## ప్రత్తిపాడు నియోజకవర్గ



ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ .వి ప్రసాద్

**మహనీయుల జయంతుల రోజున మద్యపానం నిషేదించాలి**

మహాత్మా జ్యోతి రావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతుల రోజున దేశవ్యాప్తంగా మద్యపానం నిషేదం అమలు చేయాలని ప్రముఖ న్యాయవాది, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ లీగల్ అడ్వైసర్ బత్తుల రవికుమార్ ప్రభుత్వాని కోరారు. ఈ మేరకు శుక్రవారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించి బానిసత్వం, కులనిర్ములన పై జీవితాంతం పోరాటం చేసి భారతదేశ ప్రజలకు విముక్తిని అందించడంతో పాటు గొప్ప రాజ్యాంగంను అందించిన మహనీయుల పుట్టినరోజు సందర్బంగా మద్యపాన నిషేధం అమలు చేసి తద్వారా ప్రజలకు ప్రభుత్వం మంచి సందేశం అందించాలి అని అన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా కొత్త సంప్రదాయం కి తెర తీసినట్లు ఉంటుంది అని అయన అభిప్రాయ పడ్డారు.

## జమాల్ ఖాన్ సేవలను కీర్తిస్తూ కాచవరం గ్రామస్తులు గౌరవ సన్మానం



**కూనవరం.ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి )** పోలవరం జిల్లా కూనవరం మండలం కాచవరం గ్రామానికి చెందిన ప్రజలు శుక్రవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే కే సి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం చింతూరు మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ను సాగరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించినారు. నాలుగు విలీన మండలాల్లో సమస్యలపై ప్రజల అభ్యర్థన మేరకు స్పందిస్తూ జమాల్ ఖాన్ తమ సేవలను ట్రస్ట్ ద్వారా అందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని నాలుగు మండలాల్లో జమాల్ ఖాన్ సేవలను గుర్తిస్తూ ప్రజలు సన్మానం ద్వారా తమ అభిమానాన్ని చాటుకోవటం జరుగుతుందని ఈ నేపథ్యంలోనే కాచవరం గ్రామంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేశవరం మాజీ కో–ఆపరేటివ్ డైరెక్టర్ తెలుగుదేశం మండల కార్యదర్శి చింతం రమేష్ ఆదినారాయణ, మాది అధ్యక్షులు ప్రేమ్చంద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించకండి ఆరోగ్యం కాపాడుకోండి





**చింతూరు సీఐ గోపాలకృష్ణ చింతూరు ఏప్రిల్ 10.ప్రజాజ్యోతి** గంజాయి సేవించి ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దని చింతూరు సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఏడుగురాళ్ళపల్లి సంత మార్కెట్లో యువతను ఉద్దేశించి అవగాహన కల్పించారు. గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు. సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ డిజిటల్ అరెస్టులు ఏమీ ఉండవని, మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ పేరుతో ఎవరైనా బెదిరించి డబ్బులు అడిగితే తమ దృష్టికి తేవాలన్నారు. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ మొబైల్ వాడకం పెరిగిన తర్వాత మహిళలను లొంగదీసుకోవటానికి, అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని వారిపట్ల అప్రమత్తమై పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చి తమను తాము రక్షించుకోవాలని సోదాహరణంగా వివరించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, సంతకు వచ్చిన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో నిరుపేదలకు ముద్ర రుణాల కోసం వినతి




**బనగానపల్లె ఎప్రిల్ = 10 ప్రజాజ్యోతి ప్రతినిది కొలిమిగుండ్ల:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర రుణాలను నిరుపేదలకు విస్తృతంగా అందించాలని కోరుతూ అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కొలిమిగుండ్ల బ్రాంచ్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు మరియు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ముద్ర రుణాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత, మహిళలు ఈ పథకం ద్వారా ఆర్థికంగా స్థిరపడే అవకాశముందని పేర్కొన్నారు.అందువల్ల అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని, అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంక్ అధికారులను కోరారు.బ్యాంక్ మేనేజర్ వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత విషయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సి.కె. దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఇంచార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ ఏప్రిల్ 10** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఇంచార్జ్) డాక్టర్ ప్రవీణ్ కుమార్ గారు శుక్రవారం సి.కె. దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఫ్రైడే -- డ్రై డే" కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ గారు ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, నీటి నిల్వలను పరిశీలించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం సి.కె. దిన్నెలో నిర్వహించిన చైతన్య ర్యాలీ మరియు ప్రచార కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. సందర్శనలో భాగంగా పీహెచ్‌సీలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతృత్వ మరియు శిశు మరణాల నివారణకు గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి, వంద శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నారులకు



ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు వేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.అలాగే 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం అందించే హెచ్‌పీవీ (హ్యూ) వ్యాధినిరోధక టీకా లక్ష్యాలను 100 శాతం చేరుకోవాలని, తద్వారా మండలంలోని బాలికలకు క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించాలని నిర్దేశించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సి.కె. దిన్నె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సునీత, పారామెడికల్ సూపర్వైజర్లు, పారామెడికల్ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాలు పెడితే కఠిన చర్యలు





**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 10** గంజాయి, అసాంఘిక కార్యక్రమాలు బహిరంగ ప్రదేశాల మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికార స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తు మరియు డోన్ కెమెరా ద్వార సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు కడప జిల్లా ఎస్పీ సిస్ సాల్కే నచికేతన్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డిఎస్పి బాలస్వామి రెడ్డి పర్యవేక్షణలో చెన్నూరు సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెన్నూరు పోలీస్టేషన్ పరిధిలోని గంజాయి, మద్యపానము, జూదము తదితర అసాంఘిక కార్యక్రమాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు పోలీస్ అధికారులు, ఈగల్ కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు న నిర్వహిస్తారు. డోన్ కెమెరాలు పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి జల్లేడుపడుతూ దాడి చేస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టి చేపట్టారు, శుక్రవారం చెన్నూరు పరిధిలోని సరస్వతి నగర్, లక్ష్మీ నగర్, పవర్ ప్లాంట్, ఐఏఎస్ గెస్ట్ హౌస్, దౌలతాపురం జగనన్న ఎస్టి కాలనీ, ఎస్టి రామాపురం, చెన్నూర్ టౌన్, శివాలయం వీధి తదితర జనం సంచారం లేని ప్రాంతాల్లో డోన్ కెమెరాతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించి చర్యలు చేపట్టారు. చెన్నూరు అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టణం జరుగుతుందని చెన్నూరు శ్రీ కృష్ణారెడ్డి తెలిపారు ప్రజలు గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సంబంధించిన సమాచారాన్ని ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్1972 కు తెలియజేయాలని శ్రీ కృష్ణారెడ్డి సూచించారు ఈ సమాచారం ఇచ్చిన వారి వివరాలు ఓపెన్ గా ఉంచుతామని తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు

# చివరి ధాన్యంగింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు





ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
గ్రామ అభివృద్ధికి కృషి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రుచిత

**తాళ్లపూడి, ఏప్రియల్ 10, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి రైతు భరోసానందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన సొసైటీ అధ్యక్షులు నామా వెంకట (సుబ్బారావు )కొండబాబుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందనిరైతును రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రధానంగా ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి అని పండించిన చివరి దాన్యపు గింజ వరకు గిట్టుబాటు ధరతో ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని ధాన్యాన్ని తరలించిన 24 గంటల్లో రైతు ఖాతాలోకి నగదు జమ కావడం జరుగుతుందన్నారు. సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రాలను మరియు టర్పాలిన్ లను కూడా అందిస్తున్నామన్నారు రైతులెవరు దళారులు మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. వ్యవసాయ అధికారి రుచిత మాట్లాడుతూ రైతులకు సరిపడా నాణ్యమైన గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఇష్టం వచ్చిన మిల్లుకి ధాన్యాన్ని తరలించుకోవచ్చునని తెలిపారు. అలాగే తాడిపూడి గ్రామ పంచాయతీ కు ప్రత్యేక అధికారిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నామా రంగయ్య, టిడిపి నాయకులు సిద్ధన రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి తానేటి నవీన, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ గౌతమి, సొసైటీ సెక్రెటరీ బొర్రా రామచంద్రం తిరుమలశెట్టి సత్యనారాయణ, వీరిశెట్టి రాంబాబు,రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఇసుక ర్యాంపుల నిర్వహణలో నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేసిన ఆర్డీవో కె ఆనందరావు

ర్యాంపులలో వీఆర్వోలకు విధులు తాసిల్దార్ లక్ష్మీ లావణ్య

**తాళ్లపూడి, ఏప్రియల్10, ప్రజాజ్యోతి న్యూస్** ఎన్నడూ లేని విధంగా ఈ మధ్యకాలంలో తాళ్లపూడి మండలం లో ఉన్న ఇసుక ర్యాంపులపై గ్రామ ప్రజల నుండి అధికారులకు కోకోల్లెలుగా ఫిర్యాదులు వెళ్లడం నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండల పరిధిలో ఉన్న పలు ఇసుక ర్యాంపులను ఆకస్మిక తనిఖీ చేసిన కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కే. ఆనందరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల లో లారీ కు అధిక లోడు వేసినా, బిల్లు లేకుండా ఇసుక అమ్మకాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఇసుక లారీల నుండి రోడ్లపై ప



డిన ఇసుకను ప్రతిరోజు ప్రతిరోజు శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి ఒక ఇసుక లారీ పూర్తిగా టార్పాలిన్ కట్టుకుని వెళ్లాలని లేని క్రమంలో లారీ సీజ్ చేయబడుతుందని హెచ్చరించారు. ఆర్డీవో తో పాటు తాళ్లపూడి మండల రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మండల పరిధిలో ఉన్న ఇసుక ర్యాంపులకు రెవెన్యూ ఆధ్వర్యంలో వీఆర్వోలకు డ్యూటీలు వేయడం జరిగిందని ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య తెలిపారు



# ఎమ్మార్వో ఆదేశాలతోప్రభుత్వ భూమిలో అక్రమ రహదారి నిర్మాణంపై మండల సర్వేర్ విచారణ.



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 10.** ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. దీంపోలు పంచాయతీ పరిధి నేరేడు వలస గ్రామానికి దగ్గరలో గల కొంత ప్రభుత్వ భూమిని మైదాన ప్రాంత గిరిజన నేతర భూ వ్యాపారి ఆక్రమించి రహదారి నిర్మాణం చేపట్టారని గ్రామస్తులు అనంతగిరి మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదుకుస్పందించిన రెవెన్యూ అధికారి మండల సర్వేయర్. పంచాయతీ సర్వర్. పంచాయతీ వి.ఆర్.ఓ లను విచారణ అధికారిక కమిటీ గా నియమించగా గురువారం నాడు కమిటీ సభ్యులు అక్రమ రహదారి నిర్మాణం స్థలం వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు.ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమి కబ్జా చేసి అక్రమ రహదారి నిర్మాణం చేసినట్లు సర్వేర్ల కమిటీ నిర్ధారించింది. మరో రెండు మూడు రోజులు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించవలసి ఉంది. వాస్తవాలు రుజువైతే పూర్తిస్థాయిలో రహదారిని మూసివేసే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుంది. రహదారిని ఆక్రమించడం కాకుండా గడ్డ పోరంబోకు భూమిని కూడా ఆక్రమించి ఉన్నారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ అనంతరం చర్యలు ఉంటాయని తెలిసింది.

## మనబడి- జ్ఞానబాట ర్యాలీ, మానవహారం.




**ముత్తుకూరు, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ పరిధిలో నిర్వహించిన మనబడి జ్ఞాన బాట కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిధిలో ర్యాలీ కార్యక్రమం తో పాటు మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు మధుసూదన్, హేమ సుందర్ లు విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేశారు. అనంతరం విద్యాశాఖ అధికారులు 20 సూత్రాలను తెలియపరిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్యా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ ఇసుక రీచ్ లో నిబంధనలు పాటించడం లేదని తహసిల్దార్ కు ఫిర్యాదు



**తాళ్లపూడి,ఏప్రియల్ 10, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఉన్న ఏలూరు జిల్లా కేటాయించిన ఓపెన్ ఇసుక రీచ్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా సాగిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకులు పెదపాటి కృష్ణమోహన్ (నాని), తాళ్లపూడి మండల జనసేన ప్రధాన కార్యదర్శి చెవ్వూరి రాము శుక్రవారం తాహసిల్దార్ లక్ష్మీ లావణ్య కు వినతి పత్రాన్ని సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరపాలని అలా కాకుండా నిబంధనలు తుంగలోకి తొక్కి రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా తవ్వకాలు రవాణా సాగిస్తున్నారని భారీ యంత్రాలను ఉపయోగించి 15 అడుగుల లోతుగా ఇసుకను తవ్వడం జరుగుతుందన్నారు. ఆ తవ్విన గోతులలో ప్రమాదవశాత్తు ఎవరైనా పడితే మరలా పైకి రాలేని పరిస్థితి ఉందని అలాగే ఒక బిల్లుతో లేదా బిల్లులు లేకుండా పరిమితికి మించి లారీలలో ఇసుకను తరలిస్తున్నారని లారీల నుంచి జారిపడిన ఇసుక రోడ్డుపై పడడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురికావడం జరుగుతుందన్నారు కొంతమంది వ్యక్తులు వారి ధన దాహాన్ని తీర్చుకోవడం కోసం చేసే పనుల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైనా అధికారులు ఇసుక రాంపులపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరారు

## వేప చెట్టు లో విద్యుత్ తీగలు భయాందోళనలో కాలనీవాసులు



**కంబదూరు. ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఒక వేప చెట్టు మధ్యలో విద్యుత్ తీగలు ఉండడం వలన కాలనీవాసులు భయాందోళన కు గురవుతున్నారు.గత ఆరు ఏడు సంవత్సరాల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది వర్షాకాల సమయంలో ముట్టుకుంటే చాలు షాక్ కు గురికావలసిన పరిస్థితి ఏర్పడిందని, ఎన్నిసార్లు మొరపెట్టుకున్న విద్యుత్ అధికారులు మాత్రం నిద్రమత్తులోనే ఉన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ తీగలు యమపాశ లై వేలాడుతున్న ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ మా కాలనీ వైపు కన్నెత్తి చూసిన పాపన పోలేదన్నారు. ఇదే విషయమై కళ్యాణదుర్గం డి ఈ చక్రవర్తిని వివరణ కోరగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సమీపంలో వేప చెట్టుకు వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగిస్తామని మా సిబ్బందిని అక్కడకు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం కంబదూరుకు విద్యుత్ శాఖ ఏఈ లేనందున డి ఈ కు వివరణ కోరడం జరిగింది.

# ప్రతి నీటి చుక్కా అమూల్యమే.. ‘జలధార’తోనే ఉజ్వల భవిష్యత్తు!

**చెరువుల పునరుద్ధరణే లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక**

**ఎటపాక మండలం గన్నవరం గ్రామసభలో సెక్రటరీ సురేష్ వెల్లడి**



**ఎటపాక, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** ప్రకృతి ప్రసాదించిన ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి, సద్వినియోగం చేసుకోవడమే ‘జలధార’ పథకం యొక్క ప్రధాన సంకల్పమని గన్నవరం పంచాయతీ సెక్రటరీ సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎటపాక మండలం గన్నవరం, కృష్ణవరం సచివాలయంలో ‘జలధార’ కార్యక్రమంపై ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సురేష్ మాట్లాడుతూ నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సాగునీటి సంఘాలు మరియు ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు వంద రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన వివరించారు. నియోజకవర్గ పరిధిలోని సాగునీటి వనరుల రూపురేఖలు మార్చడమే ఈ యజ్ఞం ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రధానంగా పూడికతీత పనులు: చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టడం. కాలువల ఆధునీకరణ: సాగునీరు చిట్టచివరి ఆయకట్టు వరకు చేరేలా కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయడం. నీటి మళ్లింపు: వర్షపు నీరు వృధాగా పోకుండా, ప్రతి చుక్కా చెరువుల్లోకి చేరేలా కాలువలను మళ్లించడం.పర్యావరణ పరిరక్షణ: చెరువు గట్ల పటిష్టతతో పాటు, పచ్చదనం పెంపొం దించేందుకు గట్లపై పెద్ద ఎత్తున మొక్కలు నాటడం.వీటన్నింటి ఫలితంగా భూగర్భ జలమట్టం పెరిగి, భవిష్యత్తులో సాగు, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంటే రాజు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, చిచ్చడి సూరిబాబు, కృష్ణవరం మాజీ సర్పంచ్ కురసం కృష్ణ, దానే మస్తాన్, చిచ్చడి మల్లికార్జునరావు, చిచ్చడి రామారావు, సున్నం శీను తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ యంత్రాంగం సచివాలయం సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ వెంకన్న, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వీఆర్వో పుష్పావతి, కృష్ణవరం సెక్రటరీ విజయ, వెల్ఫేర్ అసిస్టెంట్ జయ, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, ఏఎన్ఎం చిన్ని, మహిళా పోలీస్ లక్ష్మి, వీఆర్ఏ వెంకటేశ్వర రావు, ఫీల్డ్ అసిస్టెంట్ సీతారామ్మ, శానిటరీ వర్కర్ దుర్గాప్రసాద్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సోమవారం గ్రామ సభ ఏర్పాటు - తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలో రి సర్వే 5వ విడతలో భాగంలో దువ్వూరు గ్రామ సచివాలయం -1 లో సోమవారం గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు శుక్రవారం తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు. సోమవారం 13-04-2026 వ తేదీన ఉదయం 10 గంటలకు దువ్వూరు గ్రామ సచివాలయం-1 నందు గ్రామ సభలో దువ్వూరు గ్రామ రెవిన్యూ పొలం రైతులందరూ గ్రామ సభకు హాజరుకావాలని కోరారు.రి సర్వే 5వ విడత బుధవారం నుంచి మొదలవుతుందని తహసీల్దార్ తెలిపారు.

## ఈతేరు గ్రామంలో స్వామిత్వ కార్యక్రమం - ఎంపీడీవో బాబురావు అవగాహన



**బాపట్ల ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా భూమి హక్కులు, సరిహద్దుల నిర్ధారణ, పట్టాదారు హక్కులపై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీడీవో బాబురావు పాల్గొని ప్రజలకు వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామిత్వ పథకం ద్వారా గ్రామాల్లోని భూముల యాజమాన్య హక్కులు స్పష్టంగా నమోదు చేయబడతాయని, ప్రతి భూమికి ఖచ్చితమైన సరిహద్దులు నిర్ణయించబడతాయని తెలిపారు. డ్రోన్ సర్వే ద్వారా భూముల మ్యాపింగ్ జరుగుతుందని, తద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుముఖం పడతాయని వివరించారు.పట్టాదారు పాస్‌బుక్‌ల ప్రాధాన్యతను వివరించిన ఎంపీడీవో, భూమి యజమానులకు ఇది చట్టపరమైన రక్షణ కల్పిస్తుందని చెప్పారు. భూమి కొనుగోలు, అమ్మకాలు, రుణాల పొందడంలో కూడా ఈ పత్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ భూముల వివరాలను సరిచూసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి రైతుకు భూమి హక్కులను భద్రపరచడమేనని, అందుకు స్వామిత్వ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కాగిత నాగభూషణకుమారి, డాక్టర్ సుగుణ రావు, సెక్రెటరీ షణ్ముఖరావు, మన్నే సాంబయ్య, కట్ట రాధాకృష్ణ, కంచర్ల వెంకటేశ్వర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఏబీఎన్ రాధాకృష్ణ ను అరెస్ట్ చేయాలి

**మాజీ ఎమ్మెల్యేరెడ్డిశాంతి.**

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** వైయస్ఆర్ సీపీ నేతల భార్యలను కించపరుస్తూ ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన వైయస్ఆర్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మరియు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.వైయస్ఆర్ సీపీ నేతల భార్యలు, కుటుంబాలపై ఆంధ్రజ్యోతి వ్యాఖ్యలు పరాకాష్టకు చేరాయి. నేతల వ్యక్తిగత జీవితాలను దూషిస్తూ రాసిన రాతలను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాధాకృష్ణ తన జుగుప్సాకరమైన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఏబీఎన్ రాధాకృష్ణ క్షమాపణ చెప్పకుంటే వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు నీకు తగిన రీతిలో బుద్ధి చెబుతారు. ఇలాంటి వికృతమైన రాతలు రాసే రాధాకృష్ణను ఇకపై జర్నలిస్ట్ గా సంబోధించవద్దని పాత్రికేయ లోకానికి విజ్ఞప్తి చేస్తున్నాం. మహిళల గౌరవాన్ని కాపాడటంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మరియు వైయస్ఆర్ సీపీ నాయకులు పాతపట్నం పోలీస్ స్టేషన్ లో ఏబీఎన్ రాధాకృష్ణ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.అనంతరం ఆంధ్రజ్యోతి ప్రతులను దహనం చేసిన వైయస్ఆర్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మరియు వైయస్ఆర్ సీపీ నాయకులు.




## గన్నవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**21 మంది రోగులకు శస్త్రచికిత్సల కోసం రిఫర్**

**ఎటపాక, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీపురం పీహెచ్సీ పరిధిలోని గన్నవరం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పార్వతి రోగులను సమగ్రంగా పరీక్షించి, అవసరమైన మందులు అందజేసి తగు వైద్య సూచనలు ఇచ్చారు. శిబిరంలో మొత్తం 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో తీవ్ర దృష్టి లోపంతో బాధపడుతున్న 21 మందిని తదుపరి శస్త్రచికిత్సల కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కంటి ఆరోగ్యం ప్రాముఖ్యత, కంటి వ్యాధుల నివారణ పద్ధతులపై వైద్యులు అవగాహన కల్పించారు. శిబిరం నిర్వహణలో ఏఎన్ఎంలు పి. చిన్ని, ఎస్. శ్యామల, ఆశా కార్యకర్తలు పి. పద్మ, ఎస్. రాధ తదితరులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. గ్రామానికే వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంపై గన్నవరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**




**గుంతకల్లు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి శుక్రవారం గుంతకల్లు పట్టణం మున్సిపల్ కార్యాల యం నందు 33వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 62మంది లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో ఇప్పుడు వరకు 33 విడతల్లో దాదాపు గా ఐదు కోట్ల రూపాయలు 743 మంది లబ్ధిదారులకు అందించడం జరిగిందని శుక్రవారం రోజు 33వ విడత లో 59 లక్షల 46 వేల రూపా యలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని, తద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అండగా నిలిచిన నారా చంద్రబాబు నాయుడు కి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలియజేస్తు న్నాను అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు, తమ ఆర్థిక పరిస్థితి బాలేక హాస్పిటల్ నందు అప్పులు చేసి తనకు అర్జీ పెట్టుకున్నవారికి అండగా నిలిచి సీఎం చంద్రబాబు నాయుడు కి అర్జీ పంపితే ఆయన కొండంత అండగా నిలిచి వారికి సహాయం అందించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు 62 మంది లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు తో పాటు , పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ .



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు తో పాటు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు మరియు సహచర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్య సమరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు అపూర్వమని,ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ,మహనీయుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ విగ్రహం యువతలో దేశభక్తిని పెంపొందిస్తుందని తెలిపారు.ప్రజలు ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం ద్వారా చరిత్రను గుర్తుంచుకోవడం ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లాఅధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాముగుడా.కమలాపురం. మొదలగు గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణ పనులు నిమిత్తం రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరుతూ స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేసిన అనంతగిరి మండలజ.డ్పిటి.సి



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా.అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామ పంచాయతీ పరిధి మరదగుడ గ్రామ ప్రధాన రహదారి మొదలుకొని కమలాపురం. జాముగుడా. మొదలగు గిరిజన గ్రామాలకు రహదారుల సౌకర్యం నిమిత్తం రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం నాడు పాడేరు ఐ.టీ.డీ.ఏ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి స్పందన కార్యక్రమంలో అనంతగిరి మండల జడ్పిటిసి దిసరి గంగరాజు జిల్లా కలెక్టర్కు. ప్రాజెక్టు అధికారానికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారులు వినతి పత్రాన్ని పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు జెడ్పిటిసి శుక్రవారంనాడు విలేకరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగువశోభ మాజీ సర్పంచ్ సింహాద్రి. జామ గూడా గ్రామం వార్డ్ మెంబర్ మధు. పీసా కమిటీ ఉపాధ్యక్షులు వెనకల జగన్నాథం. సిపిఎం పార్టీ నాయకులు సాగర రాజు. సోమల సుబ్బారావు.పాంగ్ చిన్నారావు. సోమల ప్రసాద్. రామ్మూర్తి. గిరిజన సంఘం నాయకుడు నా రాజు సురేష్. తదితరులు పాల్గొన్నారు.


## బీజేపీ మండల అధ్యకుడును పరామర్శించిన ఎంఎల్ఏ ముప్పిడి



**తాళ్లపూడి ,ఏప్రియల్10,ప్రజాజ్యోతి న్యూస్** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తాళ్లపూడి మండల బిజెపి అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ ను పరామర్శించిన కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, అనంతరం ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కైగాల శ్రీనివాసరావు, మద్దిపట్ల శివరామకృష్ణ, కంటమణి రామకృష్ణ, మల్లిపూడి రాజేష్ మరియు కూటమి నాయకులు ఉన్నారు

## జిల్లాలో గ్యాస్ కొరత లేదు డి.ఎస్.ఓ జమీర్ బాషా స్పష్టం

**6096 సిలిండర్లు అందుబాటులో.. ఓటీపీ ద్వారా మాత్రమే డెలివరీ**



**బాపట్ల ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో వంట గ్యాస్ కొరత ఎక్కడా లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆర్. జమీర్ బాషా తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో 6096 గ్యాస్ సిలిండర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.గ్యాస్ సిలిండర్ డెలివరీ పూర్తిగా ఓటీపీ విధానంలోనే జరుగుతుందని, వినియోగదారుల మొబైల్‌కు వచ్చిన ఓటీపీని నిర్ధారించిన తర్వాత మాత్రమే సిలిండర్ అందజేయబడుతుందని పేర్కొన్నారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకొకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకొకసారి బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉందని తెలిపారు.అదనంగా, డెలివరీ బాయ్స్ అధిక ధరలు వసూలు చేసినట్లయితే వెంటనే జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 94932 47765కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# సిడిపివో పర్వత వెంకటలక్ష్మి ఆదేశాలతో మండపంలో పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమం




**కాకినాడ జిల్లా ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** 8వ పోషణ పక్వాడ కార్యక్రమం ఈ నెల 9 నుండి 23 వరకు జరుగుతుందని శంఖవరం సెక్టార్ సిడిపివో పర్వత వెంకట లక్ష్మి ఒక ప్రకటనలో తెలియచేశారు. సిడిపివో పర్వత వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్వైజర్ బీవీ రజనీ మండపం గ్రామంలో ఎస్సీ పేట అంగన్వాడీ కేంద్రంలో,బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో,అంగన్వాడీ కేంద్రం 3లో గర్భవతులకు మరియు బాలింతలకు గర్భధారణ సమయంలో ఆహారం మరియు సంరక్షణ,గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షల ప్రాముఖ్యత, గర్భధారణ సమయంలో తీసికోవలసిన పోషకాహారం,బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించటం ఆరు నెలల నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వటం ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారాన్ని ఇస్తూ తల్లిపాలు కొనసాగించడం, అదేవిధంగా పిల్లల్లో సున్నా నుండి రెండు సంవత్సరాలలో ఎక్కువగా మెదడు అభివృద్ధి చెందుతుంది కాబట్టి ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లపై అవగాహన, సమాజంలో నో స్క్రీన్ అవర్ పిల్లలు మొబైల్ ఫోన్లు అలవాటు చేయకూడదని దానివల్ల మెదడు అభివృద్ధి కుంటుపడుతుందని మొబైల్ అలవాటు లేకుండా కుటుంబ సభ్యులతో ఆట సమయం కార్యక్రమాలు నిర్వహణ కుటుంబ సభ్యులతో తాతయ్య ,నాన్నమ్మ,అమ్మమ్మ వాళ్లతో సమయాన్ని గడపడం వల్ల, తోటి పిల్లలతో ఆటలు,శారీరక వ్యాయామాలు క్రీడలు యోగా లాంటివి అలవాటు చేసినట్లయితే వారి మెదడు వికసిస్తుందని పిల్లలందరినీ మొబైల్ స్క్రీన్ నుండి దూరంగా ఉంచాలని అదేవిధంగా జంక్ ఫుడ్ అలవాటు చేయకూడదని వాటి వల్ల కిడ్నీలు మధుమేహం ఒబెసిటీ జీర్ణక్రియ సక్రమంగా లేకపోవడం క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని అవగాహన కల్పించారు. పిల్లలకు ఇంటిలో తయారుచేసిన ఆహారము స్నాక్స్,పళ్ళు వంటివి అలవాటు చేయాలని తెలియచేశారు. అదేవిధంగా తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలతో కనీసం ఒక గంట సమయాన్ని కేటాయించాలని పిల్లలతో ప్రేమగా మాట్లాడితే అది బిడ్డల మానసిక ఎదుగుదలకు చాలా ముఖ్య పాత్ర వహిస్తుందని తెలియచేశారు. తల్లులందరూ ఉప్పు, పంచదార,నూనె వాడకం తగ్గించాలని, వాటి వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు,అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 3 రద్దుకు యుటిఎఫ్ కృషి చేసింది అమలుకు కాదు: ఎటిఎ



**ఎటపాక, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** జీవో నెంబర్ 3 రద్దుకు ఐక్య ఉపాధ్యాయ సంఘం (యుటిఎఫ్) త్రికరణ శుద్ధితో పనిచేసిందని, అమలుకు కాదని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఎటిఎ) రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కణితి రామకృష్ణ ఘాటుగా ఆరోపించారు. పోలవరం జిల్లా ఎటపాకలోని ఎటిఎ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో 275, జీవో 3 చరిత్ర ప్రస్తావన 1986లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసులతో ఉపాధ్యాయ నియామకాల కోసం రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం జీవో 275 జారీ చేసిందన్నారు. దీనిపై వచ్చిన న్యాయపరమైన సవాళ్లను అధిగమించిన తర్వాత 10-01-2000న జీవో నెంబర్ 3 తీసుకొచ్చినట్లు తెలిపారు. అయితే గిరిజనేతరుల పిటిషన్‌పై 19-09-2000న ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ జీవోను రద్దు చేసిందన్నారు. ఆ తీర్పును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 25-10-2000న సస్పెండ్ చేయించడంతో ప్రత్యేక డీఎస్సీల ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టినట్లు వివరించారు. జీవో 3 రద్దు పోరాటంలో యుటిఎఫ్ పాత్ర ఏమిటని ప్రశ్నించిన ఆయన, గిరిజనేతర ఉపాధ్యాయ సంఘాలను ఏకం చేసి జనరల్ టీచర్స్ ఫోరం ఏర్పాటు చేసి కోర్టు ఖర్చులకు నిధులు సమీ కరించ లేదా అని నిలదీశారు. ఈ చర్యలు జీవోరద్దు కోసం కాకపోతే ఎందుకు చేపట్టారో స్పష్టీకరించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి సమాజానికి జరిగిన నష్టాన్ని ఎటిఎ, ఆదివాసి సంక్షేమ పరిషత్ బహిర్గతం చేస్తాయని హెచ్చరించారు. యుటిఎఫ్ సదస్సులు నిర్వహించడం సిగ్గుచేటని, ఆదివాసి ఉపాధ్యాయులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. యుటిఎఫ్ సభ్యులుగా ఉన్న ఆదివాసి ఉపాధ్యాయులు సంఘం నుంచి బయటకు రావాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డీఎస్సీలు, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి జీవో 3 రద్దు కారణమని పేర్కొన్నారు. 2009లో గిరిజన సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల అమలుపై యుటిఎఫ్ స్పందించలేదని విమర్శించా రు. 2012 నుంచి ఆదివాసి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు సాధించడంలో ఎటిఎ కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కాక రాజు, ప్రధాన కార్యదర్శి అపక నాగేశ్వరరావు, మానే ప్రవీణ్, కోశాధికారి కురసం రాకేష్, పోడియం రాజశేఖర్, మడకం రాంబాబు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే చిన్నారులకు భవిష్యత్






**దువ్వూరు, గుడిపాడు లో పోషణ పక్వాడ కార్యక్రమం**

**దువ్వూరు, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర స్థాయి ఎనిమిదివ పోషణ పక్వాడ కార్యక్రమం మండల పరిధిలోని దువ్వూరు - 7,గుడిపాడు అంగన్వాడీ కేంద్రాల పరిధిలలో దువ్వూరు, గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్స్ వరలక్ష్మి, సౌజన్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంలో సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు, తల్లిదండ్రులకు జంకు ఫుడ్, మితిమీరిన ఉప్పు, నూనె ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలు గురించి తెలియజే శారు. 0 నుండి 2 సంవత్సరాల ప్రతి బిడ్డకు మొదటి వెయ్యి రోజుల సంరక్షణ చాలా కీలకం మరియు మెదడు అభివృద్ధి 80%ఈ వయస్సులో జరుగుతుందని, పిల్లలకు మొబైల్స్ చూపించడం వల్ల కలిగే నష్టాలు, పిల్లల్లో జరిగే 5 రకాల అభివృద్ధి లను గురించి కూడా తెలియచేయటం జరిగింది.మరియు పోషకాహారం లోపం వల్ల కలిగే సమస్యలు, సంప్రదాయ ఆహారం, లోకల్ గా దొరికే ఆహార ప్రాముఖ్యత, మరియు హెల్త్ సూపర్వైజర్ జనార్దన్ రావు మాట్లాడుతూ పిల్లల పోషణ లో కుటుంబ సభ్యుల, తల్లిదండ్రులు పాత్ర గురించి తెలియచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రవి కుమార్, ఎఎన్ఎమ్ ఎస్ నిర్మల, శ్రీదేవి, ఉర్దూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంజుల, టీచర్స్ సల్మా ,ఖదిర్ బాషా, ఆశా వర్కర్ మాధవి అంగన్వాడీ కార్యకర్తలు అయిషా,రూహ ,కవిత, విమల, సునీత, తిరుమల దేవి హెల్పర్స్, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా బాధ్యత

## టిడిపి యువనేత రితేష్ రెడ్డి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపే ఉద్దేశంతో బద్వేల్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జ్ రితేష్ రెడ్డి గారు మరియు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కె. విజయమ్మ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి అర్జీదారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రజలు తమ సాగునీరు, తాగునీరు, పెన్షన్లు మరియు ఇతర వ్యక్తిగత సమస్యలపై సమర్పించిన వినతి పత్రాలను రితేష్ రెడ్డి గారు స్వయంగా స్వీకరించి, వినతిదారుల విన్నపాలను ఓపికగా విన్నారు. వినతులు స్వీకరించిన అనంతరం రితేష్ రెడ్డి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, కొన్ని ముఖ్యమైన సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అర్జీదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ చట్టబద్ధంగా న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పార్టీ శ్రేణులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్ఛార్జ్‌లు పాల్గొని ప్రజల సమస్యల సేకరణలో చురుగ్గా వ్యవహరించారు.





## కడప నగరపాలక సంస్థలో కార్యాలయంలో ఓపెన్ ఫోరం కార్యక్రమం




**కడప ప్రజాజ్యోతి (ప్రతినిధి), ఏప్రిల్ 10** కడప నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు (ప్లాన్ ఆమోదం), లేఔట్ అనుమతులు, డిపిఎంఎస్, టిడిఆర్ వంటి అంశాలపై ప్రజలకు ఎదురవుతున్న సందేహాలు, సమస్యలను పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర పాల్గొని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినిపించుకుని, వాటి తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం నగరపాలక పరిధిలో బిపిఎస్, ఎల్ఆర్ఎస్, టిడిఆర్ మరియు ప్లాన్ ఆమోదాలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు ఉన్న పౌరులు ఈ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ విభాగ సీపీ, ఏసీపీలు, టిపిబిఓలు మరియు ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాయలసీమలో జయంతి వారోత్సవాల జోష్... గుత్తిలో భారీగా నిర్వహణ..



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుత్తి జంగాల కాలనీలో అలాగే రాయలసీమ వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ మహారాజు, జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి ఆధ్వర్యంలో, తాటికొండ దేవా అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి హాజరై జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతీయ భీమ్‌సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జై భీమ్ రామాంజనేయులు, ఎంఆర్పిఎస్-ఎంఎస్పి గుత్తి ఇన్‌చార్జ్ మద్దిలేటి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, జిల్లా కార్యదర్శి ఈరన్న, బహుజన రాజ్యాధికార జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆదినారాయణ, బీఎస్పీ నేత గ్రానైట్ రామాంజనేయులు, ప్రగతిశీల మహిళా అధ్యక్షురాలు ఇంద్రదేవి పాల్గొన్నారు. అదేవిధంగా గుత్తి మండల మహిళా అధ్యక్షురాలు తాటికొండ సుంకమ్మ, గార్లదిన్నె మండలం మహిళా అధ్యక్షురాలు తాటికొండ కుళ్లాయమ్మతో పాటు పలువురు నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజలకు అందుబాటులో ఉండేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాము

**:ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామితో కలిసి శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజలనుండి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు తమకు ఏదైనా సమస్య ఉంటే అర్జీ రూపంలో తనకు తెలియజేస్తే మీ సమ స్య పరిస్కారం చేస్తామని ఇక్కడే తీరే సమస్య అయితే వెంటనే సంబంధిత అధికారి తో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు, దీర్ఘ కాలిక సమస్యలను పార్టీ ఆఫీస్ కి పంపడం జరుగు తుంది అని తెలిపారు. ప్రతి శుక్రవారం ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామని కచ్చితంగా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరి యు కార్యకర్తలు మరియు అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 10000 ఆర్థిక సహాయం చేసిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మానవ తా దృక్పథాన్ని చాటుతూ మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. శుక్రవారం గుంతకల్లు పట్టణం శ్రీనివాస్ నగర్‌లో నివాసం ఉంటూ కూలి పనులతో జీవనం సాగించే లావణ్య అనే మహిళ కుమారుడు సందీప్ నిన్న ఎస్ఎస్ ట్యాంక్‌లో పడి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని మున్సిపల్ కార్యాలయంలో నారాయణ స్వామిని కలిసి తమ బాధను తెలియజేశారు. వారికి ఆత్మీయంగా పరామర్శించిన నారాయణస్వామి మట్టి ఖర్చుల కోసం వెంటనే రూ:10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా బాధిత తల్లిదండ్రులకు తగిన ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న సచివాలయం

**పట్టణంలోని వడ్డే కాలనీ సచివాలయంలో కనిపించని సిబ్బంది.**
**తమ విధులు పట్ల నిర్లక్ష్యతను వ్యవహరిస్తున్న సచివాలయం సిబ్బంది...**
**సమస్య పరిష్కారానికై వెళ్లిన బాధిత పరిస్థితి ఏంటి....?**
**సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్.**






**కళ్యాణదుర్గం రిపోర్టర్ ఏప్రిల్ 10వ తేదీన ( ప్రజా జ్యోతి )** కళ్యాణదుర్గం పట్టణంలో వడ్డే కాలనీ నందు వార్డు నంబర్ 7,సచివాలయం కేంద్రంలో ఈరోజు ఒక ఆర్చర్యపరిచే ఘటన చోటచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే స్థానిక ప్రజలు సమస్య పరిష్కారానికై సచివాలయం కేంద్రానికి వెళ్లిన రైతులు,ప్రజలకు సచివాలయంలో ఒక్క సిబ్బంది కూడా లేక తమ సమస్య పరిష్కారానికై దారి చూపే వారు లేక ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయి, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది ఇలా ఉండగా ఆఫీసులో ఒక్క సిబ్బంది లేకా ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చాయి. ప్రజలు వివరిస్తూ తమకు సమస్య అంటూ గవర్నమెంటు కేంద్రాల వద్దకు వస్తే వీరే సక్రమంగా తమ విధుల నిమిత్తం హాజరు అవ్వరు.అలాంటిది ప్రజల సమస్య ఎప్పుడు పరిష్కారి స్తారని,అదే విధంగా ఇప్పుడు ఉన్న ప్రభుత్వ అధికారులు ప్రజల కు సేవా చేయడానికే కానీ తమ ఇష్టానుసారంగా అత్తారింటికి వచ్చి వెళ్లే విధంగా ప్రవర్తించ రాదని ఇలాంటి సిబ్బందిపై తక్షణమే ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ముఖ్యంగా పట్టణంలోనే సచివాలయం సిబ్బంది తమ విధులపై నిర్లక్ష్యతను వ్యవహరిస్తూ ఉంటే మిగతా గ్రామాల్లో ఇంకా ఎటువంటి పరిస్థితి నెలకొంది అని స్థానికుల్లో చర్చలు నెలకొన్నాయి.ఉన్నతాధికారులు ఈ పరిస్థితిని గుర్తించి ఒక సామాన్య ప్రజలకు తగిన న్యాయం చేయాలని ఈ సమస్యపై ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గుర్తించి మరొక్కసారి ఇటువంటి సమస్య సామాన్య ప్రజలకు ఎదురు కాకుండా వారిపై ఎమ్మెల్యే గారు తగిన చర్యలు తీసుకోవాలని పూర్తిగా సచివాలయం కేంద్రం నందు తీవ్రంగా ఖండించారు.




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివా రెడ్డి.** ప్రస్తుతం గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ప్లాస్టిక్ అనే పెనుభూతం వెంటాడుతున్నది. దీని అరికట్టాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కంకణం కట్టుకొని మరి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ఎక్కడో ఒకచోట రూల్స్ విస్మరిస్తూ ప్లాస్టిక్ ను వాడేస్తున్నారు. దీన్ని కట్టడి చేసేందుకు గొల్లప్రోలు పట్టణ పరిధిలో శుక్రవారం పలు వ్యాపార దుకాణంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీనివాసులు తనిఖీ లు చేశారు. వ్యాపారస్తులు, సముదాయముల సింగల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ వ్యాపారస్తులను హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వ్యాపారస్తులతో మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించమైనదని కమిషనర్ పేర్కొన్నారు, ప్లాస్టిక్ వినియోగం వల్ల ఆరోగ్య, పర్యావరణ సమస్యలు , మరెన్నో సమస్యలు వస్తాయని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ తో కూడిన గ్లాసులు, టీ కప్పులు, క్యారీ బ్యాగులు, స్పూన్ లు అలంకరణ కోసం వాడే ధర్మకోల్,, ప్లేట్లు, స్వీట్ బాక్సులు, కవర్లు మొదలగునవి నిషేధించడం జరిగిందని వ్యాపారస్తులకు తెలియజేశారు. గొల్లప్రోలు మార్కెట్ లో చిన్న దుకాణాలలోతో సహా, వాణిజ్య సంస్థలు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై నిషేధాన్ని తప్పక అమలు చేయాలని వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేశారు. అలాగే నిషేధాన్ని పాట్టించని యెడల వ్యాపార లైసెన్సును రద్దు చేస్తామని అపరాధ రుసుము విధించడం జరుగుతుందని గొల్లప్రోలు మునిసిపల్ కమిషనర్ హెచ్చరించారు. అలాగే గొల్లప్రోలు వాసులు ప్లాస్టిక్ నిషేధంపై ఓ కంకణం కట్టి మరీ అడుగులు వేస్తున్న కమిషనర్ పి. శ్రీనివాసు ను పట్టణవాసులు హర్షించారు. పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం జరగాలి అంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని గొల్లప్రోలు మునిసిపల్ కమిషనర్ పి. శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

– ఏఐవైఎఫ్ డిమాండ్




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** విద్యా సంవత్సరం పూర్తకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లలో 2025-2026 విద్యా సంవత్సరం పూర్తి అవ్వకముందే ముందస్తుగానే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు 2026-2027 సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు పేరుతో గ్రామాలకు వెళ్లి ప్రతి పట్టణంలో తిరిగి ముందస్తుగా అడ్మిషన్లు చేసుకుంటే ప్రభుత్వ విద్యా సంస్థలలో అడ్మిషన్లు తగ్గిపోతుంది ప్రభుత్వ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు తగ్గిపోతే ప్రభుత్వ విద్యాసంస్థలు మూతబడి పోతాయి, ఇప్పుడే దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 2000 వేల ప్రభుత్వ పాఠశాలలు అడ్మిషన్ లేక మూసి వేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలను మూసివేస్తే ఇప్పుడు చదువుకుంటునటువంటి పేద విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లోకి వెళ్లి చదివే స్తోమత లేక చాలా ఇబ్బందులకు గురవుతారన్నారు. కాబట్టి అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నటు వంటి కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోని ప్రభుత్వ బడులలో విద్యార్థులు చేరేలా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చి క్యాంపులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగానే అడ్మిషన్ చేసుకుంటే ఫీజు తగ్గుతుందని విద్యార్థులు తల్లిదండ్రులను మభ్యపెట్టి వారి వద్ద నుండి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. వెంటనే వీటిని అరికట్టకపోతే విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మునిరత్నం రామకృష్ణ పాల్గొన్నారు.



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివా రెడ్డి.**పిఠాపురం టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆదేశాల మేరకు గొల్లప్రోలు టిడిపి సీనియర్ కార్యకర్త కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న మాదేపల్లి రాఘవ ను గొల్లప్రోలు టౌన్ అధ్యక్షుడు గుంద్ర సుబ్బారావు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఎలాంటి ఆందోళన చేశీడ వద్దని ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు కూడా భరోసా కల్పించారు. టిడిపి పార్టీ కార్యకర్త సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా గుంద్ర సుబ్బారావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచే ఒక కుటుంబం అని పేర్కొన్నారు.

# " గ్రామగ్రామాన 'పుట్టా' నామస్మరణ.. కూటమి శ్రేణుల సమక్షంలో అంబరాన్నంటిన ఎంపీ పుట్టినరోజు సంబరాలు!"

**జిల్లా ప్రెసిడెంట్ ముమ్మడే చింతయ్య**
**ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్**
**టిడిపి నాయకులు గూడేలి లక్ష్మీనారాయణ**
**బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు**
**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)**

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఏజెన్సీ ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల కేరింతల మధ్య మండలం మొత్తం "పుట్టా" నామస్మరణతో మారుమోగింది.

**గ్రామగ్రామాన కేక్ కటింగ్:**
జీలుగుమిల్లి మండల కేంద్రం లో పాటు తాటియాకులగూడెం, పి. అంకంపాలెం, కామయ్యపాలెం గ్రామాల్లో కనీవినీ ఎరుగని రీతిలో వేడుకలు నిర్వహించారు.

**ముఖ్య అతిథి సందడి:**
ముమ్మడే చింతయ్య గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, భారీ కేక్ కట్ చేసి ఎంపీ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రజా నీరాజనం:**
కేవలం రాజకీయ నాయకులే కాకుండా మహిళలు, యువత, వృద్ధులు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ప్రియతమ ఎంపీపై అభిమానాన్ని చాటుకున్నారు.

**అభివృద్ధిపై ధీమా:**
పుట్టా మహేష్ కుమార్ యువ నాయకత్వంలో ఏలూరు నియోజకవర్గం స్వర్ణయుగాన్ని చూస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు సందడి చేశారు.
నాలి శ్రీనివాస్ యాదవ్ ఎంపీటీసీ – వేడుకల పర్యవేక్షణ
మేకల శ్రీను యాదవ సంఘం మండల అధ్యక్షుడు
గుడేలి లక్ష్మీనారాయణ, గుడ్ల రాంబాబు, కూరాకుల రవి, తోట బాలు
మామిళ్ల బలరాం, అమృతపల్లి పండు, మేకల మంగరాజు తదితరులు.

**నాయకుల సందేశం:**
"ప్రజల మనిషి, నిరంతరం అభివృద్ధి కోసం పరితపించే యువ కెరటం పుట్టా మహేష్ కుమార్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి. ఆయన నేతృత్వంలో జీలుగుమిల్లి ప్రాంతం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని



కోరుకుంటున్నాం." అని కూటమి నాయకులు పేర్కొన్నారు. మండలంలోని ప్రధాన కూడళ్లన్నీ ఫ్లెక్సీలు, తోరణాలతో నిండిపోయి, ఈ వేడుకలు ఒక రాజకీయ వేడుకలా కాకుండా ప్రజల పండుగ లా సాగాయి.

## గుంటూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం




**గుంటూరు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గుంటూరు నగరంలోని శ్రీ కన్వెన్షన్‌లో శుక్రవారం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశంలో మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి పాల్గొన్నారు. కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు మరియు పరిశీలకులతో ఈ సమావేశం నిర్వహించబడింది. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చలు ఈ సందర్భంగా జరిగాయి.ఈ సమావేశంలో నాయకులు పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని, గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మరింత అనుసంధానం పెంచుకుని, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, జిల్లా స్థాయి నేతలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాతపట్నం నియోజకవర్గం బీఎల్ఏ-1 గా సిరిపురం త్రివేణి నియామకం





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** విశాఖపట్నం లో నిర్వహించిన సమగ్ర ఓటరు సవరణ - 2026 ఎస్ ఐ ఆర్ శిక్షణ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సిరిపురం తేజేశ్వరరావు సూచన మేరకు పాతపట్నం నియోజకవర్గం బీఎల్ఏ-1 గా సిరిపురం త్రివేణి ని నియమించారు. ఈ సందర్భంగా మాధవ్ నియామకపత్రాన్ని శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు కి అందజేశారు.



కరెంటులో జన బాట ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 10. మండల పరిధిలోని రుద్రభారతిపేట, సాటిలైట్ సిటీ నందు విద్యుత్ శాఖ వారు శుక్రవారం కరెంటులో జన బాట నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం నందు కడప జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ సోము శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి సేవియా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మండల ఇంజనీరు రామలింగారెడ్డి తమ సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏదైనా విద్యుత్ సరఫరాల సమస్యలు ఉన్నాయని , విద్యుత్ కనెక్షన్ల విషయం లోను, మీటర్ల పనితీరు విషయంలోనూ, లైన్లో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని, మీటర్ బిల్లింగ్ విషయంలోనూ, విద్యుత్ కనెక్షన్ల విషయంలోనూ, విద్యుత్ పనితీరు పరిశీలన చేయడం ప్రజల నుండి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే విద్యుత్తు సిబ్బంది కానీ సెక్షన్ అధికారి గాని, పై అధికారి గాని తెలియవచ్చునని తెలియజేశారు, ప్రజల నుండి ఏవైనా ఫిర్యాదులుకుంటే తెలపాలని కూడా కోరారు. రుద్రభారతి పీటలోని అన్ని వీధులలో ప్రజలను చైతన్య పరచడం ప్రతి ఒక్కరిని విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయని తెలపాలని కోరడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే మేము ప్రజల వద్దకు వచ్చాము అని అని అడిగి ఏమన్నా సమస్యలు ఉంటే ప్రజల వద్దనే పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఎస్వీ కాలం విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండి ఎక్కడైనా వైర్లు తెగి తెగిపోయే ప్రమాదం ఉంటే మీ వర్షాకాలం విద్యుత్ వైర్ల కు దూరంగా ఉండాలని విద్యుత్ ప్రవాహోవల పట్ల తెలియకుండా ముట్టుకోవద్దని. ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది .మరియు ప్రజలు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని చైతన్య పరిచయం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చెన్నూరు అసిస్టెంట్ ఇ?

## సీఎం చంద్రబాబుతో జిల్లా ప్రజా ప్రతినిధుల భేటీ

## అభివృద్ధికి పలు హామీలు



**బాపట్ల ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులు భేటీ అయ్యారు. జిల్లా అభివృద్ధి, సాగునీరు, రైతు సంక్షేమం వంటి అంశాలపై చర్చ జరిగింది. సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నక్కా ఆనందబాబు, ఎం.ఎం.కొండయ్య, వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు.పర్చూరు అభివృద్ధిపై ఎమ్మెల్యే ఏలూరి పలు కీలక అంశాలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వరద కాల్వల ఆధునికరణకు రూ.89.70 కోట్ల ప్రతిపాదనకు సీఎం సానుకూలంగా స్పందించారు. శనగల కొనుగోలు వేగవంతం చేయాలని, ఆలేరు వాగు రైతులకు రూ.17.76 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశించారు.గుంటూరు ఛానల్ భూసేకరణకు లైన్ క్లియర్ ఇవ్వగా, పర్చూరులో 100 పడకల ఆసుపత్రికి ఆమోదం తెలిపారు. మార్కెట్ యార్డుల పునర్విభజన, రోడ్లు--వంతెనల అభివృద్ధి, ఇనాం భూముల సమస్య పరిష్కారం వంటి అంశాలు కూడా చర్చకు వచ్చాయి.అదేవిధంగా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం సూచించారు. రైతులకు మద్దతు ధరలు, కొనుగోలు సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో పెట్టుబడులు ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించారు.




# చరిత్రను తిరగరాసిన రణ్‌వీర్ సింగ్..

**రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన మొదటి బాలీవుడ్ సినిమాగా 'ధురంధర్ 2'**

బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్య ధర్ రూపొందించిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేటను కొనసాగిస్తూ సరికొత్త మైలురాయిని అధిగమించింది. గతంలో 'బాహుబలి 2', 'పుష్ప 2' వంటి చిత్రాలు అన్ని భాషల్లో కలిపి భారీ వసూళ్లు సాధించినప్పటికీ, కేవలం హిందీ వెర్షన్‌లోనే రూ.1000 కోట్ల నెట్ వసూళ్లను సాధించిన మొదటి భారతీయ చిత్రంగా 'ధురంధర్ 2' రికార్డు సృష్టించింది. ఈ ఘనత సాధించిన తొలి బాలీవుడ్ చిత్రంగా ఇది చరిత్రలో నిలిచిపోనుంది. ఈ సినిమా విడుదలైన నాటి నుంచే థియేటర్ల వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ట్రేడ్ అనలిస్టుల అంచనాలను తలకిందులు చేస్తూ, కేవలం 21 రోజుల్లోనే రూ.1041 కోట్ల నికర వసూళ్లను రాబట్టింది. ఇక ప్రపంచవ్యాప్తంగా గ్రాస్ వసూళ్ల విషయానికి వస్తే, ఈ చిత్రం ఇప్పటికే రూ.1665 కోట్ల మార్కును దాటి తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. 2025లో బ్లాక్‌బస్టర్ హిట్ సాధించిన 'ధురంధర్'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, కథా బలంతో పాటు అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్స్‌లతో ప్రేక్షకులను కట్టిపడేసింది. రణ్‌వీర్ సింగ్ తన కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌కు తోడు, సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటుల కలయిక సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సారా అర్జున్, రాకేష్ బేడీ తమ నటనతో సినిమాకు వెన్నుముకగా నిలిచారు.

## రావు బహదూర్' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్



వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నలేటెస్ట్ చిత్రం 'రావు బహదూర్'. 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ ఫస్ట్ లుక్, టీజర్ ఆధారంగా ఇది ఒక విభిన్నమైన పీరియడ్ డ్రామా అని, సత్యదేవ్ తన కెరీర్‌లో డిఫరెంట్ రోల్ చేస్తున్నారని అర్థం అవుతుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు ఓ కూల్ పోస్టర్ రిలీజ్ చేస్తూ.. 'ప్రేమకు అంకితం, ప్రేమ నుండే పుట్టిన గీతం 'ఓ సుందరి'.. 'రావు బహదూర్' నుంచి ఫస్ట్ సింగిల్ ఓ సుందరి ఏప్రిల్ 15న విడుదలవుతోంది' అని తెలిపారు. ఇక విడుదల చేసిన పోస్టర్‌లో హీరో అండ్ హీరోయిన్ లుక్ కూల్‌గా ఆకట్టుకుంటోంది. కాగా.. మహేష్ బాబు, నమ్రత సమర్పిస్తున్న ఈ చిత్రం క్షీణిస్తున్న కులీన వర్గాల నేపథ్యంతో సాగుతుంది. ఇందులో సత్యదేవ్‌తో పాటు దీప థామస్, ఆనంద్ భారతి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 2026 సమ్మర్ టార్గెటా ఈ చిత్రం రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా.. డేట్ త్వరలో ప్రకటించనున్నారు మేకర్స్.



# మనకు దక్కాల్సినవి సరైన సమయం వచ్చినప్పుడే దక్కుతాయి..

మలయాళ ముద్దుగుమ్మ మమితా బైజు.. ప్రజెంట్ బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా ఆఫర్స్ అందుకుంటూ బిజీ లైఫ్ లీడ్ చేస్తుంది. ఆమె నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఒకటి. కోలీవుడ్ వర్సటైల్ యాక్టర్ సూర్య, సెన్సిబుల్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్టు సంబంధించిన షూటింగ్ ప్రజెంట్ శరవేగంగా జరుగుతున్నది. ఇందులో భాగంగానే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సినిమాపై ఆసక్తికర కామెంట్స్ చేసింది మమిత. 'విశ్వనాథ్ అండ్ సన్స్ చిత్రంలో ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు బలమైన ఎమోషనల్ కంటెంట్ కూడా ఉంటుంది. ఇది ఒక సంపూర్ణ వినోదాత్మక చిత్రంగా రూపొందగా.. ఈ చిత్రం ప్రేక్షకులకు పూర్తిస్థాయిలో ఎగ్జైట్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. నన్ను నమ్మండి.. ఈ సినిమా అద్భుతంగా ఉండబోతోంది' అని తెలిపింది. అలాగే తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ.. 'నేను మలయాళ చిత్రసీమలో నా ప్రయాణాన్ని ఒక సహాయ నటిగా ప్రారంభించాను. ఇప్పుడు ప్రధాన పాత్రల వైపు అడుగులు వేస్తున్నాను. ప్రతి విషయాన్ని దశలవారీగా ముందుకు తీసుకెళ్లడాన్ని నేను విశ్వసిస్తాను.. ఎందుకంటే మనకు దక్కాల్సినవి సరైన సమయానికి తప్పక మనల్ని చేరుతాయి' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది మమిత.

# రాజశేఖర్ ఫిట్‌నెస్ సీక్రెట్



టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ ఈ మధ్యే తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టి వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరిస్తున్నాడు. కొంత కాలం క్రితం నితిన్ హీరోగా రూపొందిన ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ చిత్రంలో కీలకమైన పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించాడు. ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ దగ్గర ఫెయిల్యూర్ అయింది. తాజాగా శర్వానంద్ ప్రధాన పాత్రలో రూపొందిన బైకర్ చిత్రంలో ఈయన శర్వానంద్ కి తండ్రి పాత్రలో నటించాడు. ఈ మూవీలోని రాజశేఖర్ పాత్రకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం రాజశేఖర్ వయస్సు 64 సంవత్సరాలు, అయినా కూడా ఈ సీనియర్ నటుడు ఎంతో ఫిట్‌గా, అందంగా కనబడుతున్నాడు. దాంతో ఈయన ఎలాంటి డైట్ పాటిస్తాడు అని తెలుసుకోవాలి అనే ఉత్సాహం జనాల్లో బాగానే ఉంది. తాజాగా రాజశేఖర్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో ఆయన రోజు ఎలాంటి ఫుడ్ తీసుకుంటారు అనేది క్లియర్గా చెప్పుకొచ్చాడు. రాజశేఖర్ మాట్లాడుతూ... నేను రోజు తీసుకునే ఆహారం విషయంలో ఎక్కువ శాతం పండ్ల రసాలకు ప్రాముఖ్యత ఇస్తాను. రోజులో వాటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటాను. కేవలం మంచి ఫుడ్ తీసుకోవడం మాత్రమే కాకుండా రోజులో కొన్ని గంటల పాటు వ్యాయామం కూడా చేస్తుంటాను. దాని ద్వారా కూడా మన శరీరం ఎంతో బాగుంటుందని, ఇలా మంచి డైట్, శరీరానికి తగిన ఎక్సర్సైజ్ రెండూ సమాన స్థాయిలో మెయింటెన్ చేయడం వల్లే తాను ఈ వయసులో కూడా అందంగా ఉన్నట్లు రాజశేఖర్ తాజాగా చెప్పుకొచ్చారు.

# రూ.10 కోట్లు పెడితే రూ.100 కోట్లు.. మలయాళంలో హిట్టు కొట్టిన తెలుగు నిర్మాత



మలయాళంలో రెండేళ్ల క్రితం సంచలన విజయం సాధించిన చిత్రాల్లో "వాళా" ఒకటి. కేవలం రూ.4 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ ఏకంగా రూ.40 కోట్లు వసూలు చేసింది. వాళా అంటే మలయాళంలో అరటి మొక్క అని అర్థం. అలాగే పనీపాటా లేకుండా తిరిగే సోమరులని కూడా అదే పేరుతో పిలుస్తారు. వాళా చిత్రానికి 'బయోపిక్ ఆఫ్ బిలియన్ బాయ్స్' అనేది ట్యాగ్‌లైన్ ఇచ్చారు.

**మలయాళంలో హిట్ కొట్టిన తెలుగు డైరెక్టర్**

2024లో వచ్చిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'వాళా 2' వచ్చింది. 'బయోపిక్ ఆఫ్ బిలియన్ బ్రోస్' అనేది ఉపశీర్షిక. ఈ రెండు భాగాలకు కథ అందించింది విపిన్ దాస్ ఒక్కరే అయినా.. దర్శకులు మాత్రం మారారు. మొదటి భాగానికి ఆనంద్ మీనన్ దర్శకత్వం వహించగా రెండో భాగాన్ని సవిన్ డైరెక్ట్ చేశాడు. సీక్వెల్‌కు రూ.10 కోట్ల బడ్జెట్ కేటాయించారు. తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ సినిమా నిర్మాతల్లో ఒకరిగా ఉన్నాడు.

**సెంచరీ కొట్టిన వాళా 2**

ఏప్రిల్ 2న విడుదలైన ఈ చిత్రం ఏకంగా సెంచరీ కొట్టింది. కేవలం వారం రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిపోవడం విశేషం. ఈ ఏడాది మన శంకరవరప్రసాద్‌గారుతో హిట్ అందుకున్న సాహు గారపాటి.. మూడు నెలల్లో వాళా 2తో మరో బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు. కాగా వాళా మొదటి భాగం హాట్‌స్టార్‌లో మలయాళంతో పాటు తెలుగులోనూ అందుబాటులో ఉంది.




# వరుణ్ తేజ్ కొరియన్ కనకరాజు నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,